నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 09, మార్చి 2023 16 పేజీలు



# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

## పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి, ఎమ్మెల్యే దంపతులు



2లో...



**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పథకం కింద తెల్లరేషన్ కార్డు (ఫుడ్ సెక్యూరిటీ కార్డు) కలిగిన ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల వరకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు పొందడానికి కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి. రాష్ట్రం లోని ఆరోగ్యశ్రీ కింద రూ. 2 లక్షల వరకు వైద్య ఖర్చులు ఇచ్చేవారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ విలీనంతో మరో రూ. 3 లక్షల వరకు లాభం చేకూరనుంది. ఆహార భద్రతా కార్డు నెంబర్‌తో ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేస్తారు. ఆధార్ కార్డు, గతంలో రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ చెబితే ఓటిపి ద్వారా పొందుపర్చుతారు. ఏప్రిల్ నెలలో ఈ ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేయను న్నారు. దేశంలో ఎక్కడైనా ఆయుష్మాన్ భారత్ సేవలు పొందవచ్చు.

# ఆయుష్మాన్‌తో ఆరోగ్యం

- రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు
- క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి
- 31 వరకు ఈ కేవైసీకి అవకాశం

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉంటే దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఉచిత వైద్య సేవలు పొందడానికి అనుకూలంగా పొందుపరిచారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ వేర్వేరుగా కార్డులు అందజేస్తారు. దీంతో ఈ పథకం ద్వారా 1665 రకాల వ్యాధులకు చికిత్స చేయనున్నారు. ప్రధానంగా మోకాలు చిప్ప మార్పిడి, కిడ్నీ, గుండె మార్పిడి, కాలేయ వ్యాధులతో పాటు చాలా రకాల వ్యాధులకు శస్త్ర చికిత్సలు చేసుకునే వీలు కల్పించారు. పిల్లల నుండి వృద్దుల వరకు ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు పొందేందుకు అర్హులు. ఈ నెల 31 వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రత్యేక కేంద్రం వద్ద ఆరోగ్య మిత్ర, ఆరోగ్యశ్రీ సిబ్బంది అందుబాటులో ఉంటారు. వ్యక్తి తప్పనిసరిగా శిబిరం వద్దకు వెళితే ఫోటో తీసుకుని




2 లో..



# రైతులకు చేరువయ్యేందుకు.. అడుగులు

## విస్తరణ దిశగా సహకార సంఘాలు

**గుండాల, ప్రభాతవార్త :** సహకార సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మారుమూల గ్రామీణ ప్రాంతాలలోని వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సేవలు అందించే దిశగా సహకార సంఘాలను క్షేత్రస్థాయిలో విస్తరణ జరగాలని, ఈ మేరకు ప్రస్తుతం ఉన్న పీఏసీఎస్‌ల సంఖ్యను మరింత పెంచాలని, అందుకు అవసరమైన మార్గదర్శకాలను జారీ చేయాలని ప్రభుత్వం ఫిబ్రవరి చివరి వారంలో నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 906 సహకార సంఘాలు ఉండగా వాటి సంఖ్యలను 2600కు పెంచేందుకు సంబం ధిత అధికారులు కసరత్తులు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 107 సహకార సంఘాలు ఉండగా వాటి పరిధిలో 2,78,683 మంది సభ్యులు కలిగి ఉన్నారు. అదే యాదాద్రి జిల్లా లో 20 సహా కర సంఘాలు ఉండగా వాటి పరిధిలో 59, 840 మంది రైతులు ఉన్నారు. వీటి సంఖ్యను కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విస్త రణ చేపడితే మరిన్ని సహ కార సంఘాలు పెరగనున్నాయి.

8లో...



2లో...

# నూతన రైల్వేలైన్‌కు ప్రతిపాదనలు

- నల్లగొండ ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి
- రేషన్ బియ్యం అక్రమ దందాపై కేంద్రం ఆగ్రహం

నేరేడుచర్లటౌన్ మార్చి 8 ప్రభాతవార్త

కోదాడ, హుజూర్‌నగర్, మిర్యాలగూడ ప్రాంతాల లో సిమెంట్ పరిశ్రమలు అధికంగా ఉండి దక్షిణ భారతదేశం మొత్తం సరఫరా చేస్తుండటం, రైస్ ప్యాడీ బిజినెస్ మరింత అభివృద్ధి చెందడం కోసం డోర్నకల్, నేలకొండపల్లి, ముదిగొండ, కోదాడ, హుజూర్‌నగర్, వరదాపురం, నేరేడుచర్ల, మిర్యాల గూడ ప్రాంతాలను కలుపుతూ నూతన రైల్వేలైన్ కొరకు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచినట్లు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్



# మహిళా సంక్షేమానికి పెద్దపీట

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

గుండాల ప్రభాతవార్త:

మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నారని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా అనే కార్యక్రమాన్ని 2లో...

బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా బాగుంటేనే కుటుంబాలు బాగుంటాయని నమ్మే నాయకుడు సిఎం కేసిఆర్ అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్యం మహిళా

# ఆడ బిడ్డకు అండగా కేసిఆర్

2లో...



# ఆయుష్మాన్‌తో ఆరోగ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

వివరాలను నమోదు చేస్తారు. రాష్ట్రంలో ఎక్కడి నుండైనా నమోదు చేసుకోవచ్చు. దగ్గరలో ఉన్న ఆరోగ్య మిత్ర లేదా సిఎస్‌సీ కేంద్రాల్లో, ఆరోగ్యశ్రీ ఎం ప్యానెల్ ఉన్న ప్రతి ఒక్క ఆసుపత్రి వద్దకు రేషన్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు తీసుకెళ్లి చెబితే నమోదు చేస్తారు. వీటిపై అవగాహన లేకపోవడంతో ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. చిట్యాల మండల వ్యాప్తంగా సుమారు 16,383 కార్డులు ఉండగా 51,088 మంది లబ్ధిదారులు ఉన్నారు. కానీ గ్రామాల్లో అవగాహన, ప్రచార లోపంతో వాటి ఫలాలను పొందలేకపోతున్నారు.

**ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నాం: ప్రమోద్‌కుమార్, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త**

ఆహార భద్రతా కార్డు కలిగిన ప్రతి ఒక్కరు అర్హులు. ఆరోగ్య మిత్ర, ఆరోగ్యశ్రీ ఎంప్యానెల్ ఉన్న ఆసుపత్రుల్లో లేదా సీఎస్‌సీ కేంద్రాల్లో రేషన్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు చెబితే ఉచితంగా ఈ కేవైసీ నమోదు చేస్తారు. పలు గ్రామాల్లో ఆరోగ్యమిత్ర ఆధ్వర్యంలో ప్రక్రియ చేస్తున్నాం, ఈ ప్రక్రియలో మరింత వేగం పెంచుతాం. ఈ నెల 31 వరకు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేయించుకుని ఆయుష్మాన్ భారత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి. ఆయుష్మాన్ భారత్ కార్డుల కోసం ఈకేవైసీ ఉచితంగా చేయబడును. ఎవరైనా డబ్బులు అడిగినచో 8333815944 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

**క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి: పల్లపు బుద్దుడు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉరుమడ్ల**

కేంద్రంలోని ప్రధాన మంత్రి మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టింది. కానీ ప్రచార లోపంతో క్షేత్ర స్థాయిలో వాటి ఫలాలు నిరుపేదలకు అందడం లేదు. గ్రామాల్లోని ప్రజలకు ఆయుష్మాన్ భారత్ పథకంపై అవగాహన కల్పించేలా అధికారులు చొరవ తీసుకోవాలి. ఆరోగ్య మిత్ర, సీఎస్‌సీ కేంద్రాలకు వెళ్లాలంటే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. గతంలో మాదిరిగానే ఆరోగ్యమిత్రను స్థానిక పిహెచ్‌సిలో కొనసాగించాలని, గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య సిబ్బందితో ఈ కేవైసీ చేయించేలా చర్యలు తీసుకోవాలి.

# రైతులకు మరింత చేరవయ్యేందుకు అడుగులు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రస్తుతం వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో జిల్లాలో కొనసాగుతున్న 92 క్లస్టర్ల స్థానంలో సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని ఆలోచనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం కొనసాగుతున్న క్లస్టర్ల గ్రామాల్లో రైతు వేదికల పేరిట ఇటీవల పక్క భవనాలను నిర్మించారు. ఒక్కొక్క రైతు వేదిక నిర్మాణానికి సుమారు రూ.22 లక్షలను వినియోగించారు. వాస్తవంగా సహకార సంఘాలను మరింత విస్తరించి సమర్ధవంతంగా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు, రాబోయే ఐదేండ్లలో మరిన్ని సహకార కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అడుగుల వేస్తే గుండాల మండలంలో మరో ఏడు సహకార సంఘాలు ఏర్పాటు కానున్నాయి. గతంలో ఒక్కొక్క మండలంలో రెండు, మూడు సహకార సంఘాలు ఉండగా వాటి స్థానంలో మండలానికి ఒకటి చొప్పున సహకార సంఘాలను కుదించారు. సహకార సంఘాల పరిధిలో నుండి రైతులకు 15 రకాల సేవలను అందించాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించినట్లు తెలుస్తుంది. ఇది ఇలా ఉంటే ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న 107 సహకార సంఘాల్లో 65 సహకార సంఘాలకు పక్కా భవనాలు ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలు పనిచేస్తున్న సిబ్బంది హెచ్‌ఆర్ పాలసీ మలు చేస్తూ ఉత్తర్వులు నెంబర్ 44ను జారీ చేసింది. ఫలితంగా 2009 సంవత్సరానికి ముందు ఉన్న 111 మంది సీనియర్ సీఈవోలతో పాటు 2009 నుండి 2019 మార్చి 30 లోపు సంఘ సేవలు అవసరాల నిమిత్తం పాలకవర్గ సభ్యులు నియామకం చేసుకున్న సిబ్బందికి సైతం హెచ్‌ఆర్ పాలసీ అమలు అవసరాల నిమిత్తం పాలకవర్గ సభ్యులు నియామకం చేసుకున్న సిబ్బందికి సైతం హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయడానికి ప్రభుత్వం ఇటీవల గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో మరో 110 మంది సీఈవోలతో పాటు 120 మంది సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు హెచ్‌ఆర్ పాలసీ నిబంధనలు వర్తించేలా ప్రభుత్వం ఆదేశాల జారీ చేసింది. ప్రస్తుతం గుండాల మండ లంలో పెద్ద పడిశల, గుండాల, సుద్దాల, సీతారాంపురం, వస్తాకొండూరు, గంగాపురం, వెల్మజాల గ్రామాలో క్లస్టర్లు వ్యవసాయ శాఖ పర్యవేక్షణ కొనసాగుతున్నాయి. ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సహకార సంఘాలను విస్తరణ చేపడితే ప్రస్తుతం వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో కొనసాగుతున్న క్లస్టర్ గ్రామాలు సహకార సంఘాలుగా రూపుదిద్దుకోనున్నాయి.

# నూతన రైల్వేలైన్‌కు ప్రతిపాదనలు

**(మొదటి పేజీ తరువాయి..)**

నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన బుధవారం సాయంత్రం నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం పెదవెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఉన్న జగ్గయ్యపేట, జాన్‌పాడ్, విష్ణుపురంల నుండి గూడ్స్ రైలు సౌకర్యంతోపాటు ప్యాసింజర్ ట్రైన్ ప్రతిపాదనలు కూడా కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచినట్లు ట్రాక్ నిర్మాణంలో కొన్ని లోపాలు ఉండటం వలన ప్యాసింజర్ ట్రైన్ ఆలస్యమవుతుందని, ఈ రెండు ప్యాసింజర్ ట్రైన్‌లు మంజూరైతే ఈ ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమ, ప్యాడి బిజినెస్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు నియోజకవర్గంలో జోడో యాత్రకు బదులుగా ఇంటింటి ప్రచారం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యువజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా నిరుపేదలకు ఉచితంగా సరఫరా చేస్తున్న బియ్యం అక్రమదందాపై కేంద్ర ప్రభుత్వం ఆగ్రహంగా ఉందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు అందిస్తున్న బియ్యం 90శాతం ప్రజలు తినడానికి ఉపయోగించని విషయం విదితమేనని, దీంతో తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ్యుల కనుసన్నలలో కొందరు మాఫియాగా ఏర్పడి అక్రమ దందా చేస్తున్నారని, బీరు ఫ్యాక్టరీలకు, కోళ్ల పారాలకు, రీసైక్లింగ్‌లకు ఉపయోగించడంపై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, ఈ విషయం ఎఫ్‌సిఐ దృష్టికి తీసుకుపోవడంతోపాటు పార్లమెంట్‌లో కూడా ప్రస్తావించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క వ్యక్తికి 5కిలోల చొప్పున సరఫరా చేస్తున్న ఉచిత బియ్యం పథకంను తన పథకంలాగా ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం పెద వెంకటరెడ్డికాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలాంటి నాయకుడని, సర్పంచ్‌గా, కాంగ్రెస్‌పార్టీ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి విశేష సేవలందించారని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలోమ ండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్, మఠంపల్లి మండలపార్టీ అధ్యక్షుడు మంజూనాయక్, బెట్టెతండా సర్పంచ్ మాళోతు మోతీలాల్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చప్పిడి నాగిరెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట రామారావు, రామకృష్ణారెడ్డి, కటికం రమేష్, పారేపల్లి సత్యనారాయణ, రాచకొండ అజయ్, తాళ్ల సురేష్‌రెడ్డి, ఇనపాలపిచ్చిరెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, సుందరి నాగేశ్వరరావు, వీరమాచినేని కృష్ణయ్య, రామకృష్ణ, సైబాల్, సైదానాయక్, మచ్చ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం... ఇంటికి సౌభాగ్యం

## కలెక్టర్ కృష్ణ ఆధిత్య

**ఏటూర్‌నాగారం, మార్చి 08,ప్రభాతవార్త:** మహిళల ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యమని ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళా క్లీనిక్ ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తుందని కలెక్టర్ కృష్ణ ఆధిత్య అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో అందించే సేవలు డయాగ్నోస్టిక్స్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, సూక్ష్మ పోషక లోపాలు, ఇంటర్నల్ ఇన్‌పెక్షన్స్, కుటుంబ నియంత్రణ, ఋుతు సమస్యలు, మెనోపాస్, లైంగిక వ్యాధులు, అధిక శరీర బరువు తదితర సమస్యలపై మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య నిపుణులచే అందిస్తున్న సేవలను సధ్వినియోగం చేసుకోవాలని అన్నారు. వారంలో ఒక రోజు మంగళవారం వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి 365 రోజులు సేవలందించబడుతాయని తెలిపారు. అన్ని వయసులగల మహిళలకు ఎనిమిది రకాల సర్వీస్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనంతరం ఆకులవారి ఘన్‌పూర్‌లోగల ఆరోగ్య ఉప కేంద్రాన్ని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం పీవో అంకిత్ మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మహిళలంతా సధ్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా సమస్యలున్నట్లయితే హెల్త్ డెస్క్ ములుగు జిల్లా ప్రధాన వైద్యశాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా. అప్పయ్య, జిల్లా జెడ్పి కో ఆప్షన్ మెంబర్ వలియాబీ సలీం, ఎంపిపి అంతంటి విజయ నాగరాజు, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, స్టేట్ ఆరోగ్య మహిళా ప్రోగ్రాం అధికారి డా. పృధ్వీ, డా. వెంకటేశ్వరరావు, డా. సుమలతలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

**నాగారం 08 ప్రభాతవార్త**

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలోని శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణ వేడుకలను మంగళవారం రాత్రి ఆలయ కమిటి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి సునిత దంపతులు, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కమల దంపతులు హాజరై స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ మండల పరిధిలో అత్యంత ప్రసిద్ధి చెందిన ఆలయం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయమని అన్నారు. బ్రహ్మోత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. సీతారామచంద్ర స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూరం మణి వెంకన్న, వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ యారాల రాంరెడ్డి, ఇఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మెన్ ఆవుల సతీష్, వైస్ చైర్మెన్ మామిడి మల్లయ్య, సర్పంచ్ నర్సింహ్మారావు, ఎంపిటిసి జంపాల శోభ రాజు, ఉప సర్పంచ్ నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రారంభించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మహిళాల కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక, కేసీఆర్ కిట్, అమ్మఒడి లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాంద్ర అమరావతి, జిల్లా సభ్యులు ఎండి.ఖలీల్, తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోధ, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి, సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి ప్రకాష్, పందుల రేఖ, దార సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ హైమావతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ వేణు, మాధవి, ఆరోగ్య మిత్ర శ్రీనివాస్, సిబ్బంది వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఆడ బిడ్డకు అండగా కేసిఆర్

**(మొదటి పేజీ తరువాయి..)**

పథకంను జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబాకర్ పథకాల తర్వాత అంతటి గొప్ప పథకం ఆరోగ్య మహిళా పథకం(మహిళా ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం) అని పేర్కొన్నారు. ఈ పథకం కింద బీబీనగర్ పిహెచ్‌సి సెలెక్ట్ చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళా సోదరీమణులు ప్రతి మంగళవారం హాస్పత్రిలో నిర్వహించే వైద్య పరీక్షలు చేసుకుని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళల స్వావలంభన, సాధికారత కోసం కృషి చేస్తున్న సిఎం కేసిఆర్ మహిళా బంధుగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ కుటుంబంలో, సమాజంలో అన్ని రకాలుగా వివిధ స్థాయిల్లో తమ పాత్ర పోషిస్తుందన్నారు. గత ప్రభుత్వాల్లో మహిళలు అనుకున్న పురోగతి సాధించలేదని గుర్తించిన సిఎం కేసిఆర్ మహిళల కోసం తెలంగాణ రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళల రక్షణ, పోషణ కోసం అత్యదిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారానే వారి అభివృద్ధి సాధ్యం అని నమ్మి ఆరోగ్య లక్ష్మి, భరోసా కేంద్రాలు, షీ టీమ్స్ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రుల నుంచే ముందు ఆడ పిల్ల గురించి ఆలోచనల్లో మార్పు రావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో మహిళలను భాగస్వామ్యం చేసిన ఘనత సిఎం కేసిఆర్‌దే అన్నారు. మహిళా కమిషన్ సిఎం కేసిఆర్ ఆలోచన మేరకు బాగా పనిచేస్తుందన్నారు. ఇందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. సమాజంలో సగ భాగం మహిళలు అని వారి కోసం ఈ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి వారి అమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మహిళలు అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని సిఎం కేసిఆర్ నమ్మి అనేక అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. మహిళల భద్రత కోసం పెద్దపీఠ వేశారన్నారు. దేశంలో మొదటి సారి ఎస్సీ, ఎస్టీ అమ్మాయిల కోసం 53 డిగ్రీ గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. మహిళలు సాధించిన విజయాలు, సాధించాల్సిన లక్ష్యాల గురించి మహిళా దినోత్సవం జరుపుకుంటారని గుర్తు చేశారు. సమాజం అభివృద్ధి జరగాలంటే మహిళల పాత్ర ఎంతగానో ఉంటుందన్నారు. మహిళలకు సిఎం కేసిఆర్ అన్ని రకాల అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోలి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి పెద్ద పీట

**- సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహిళ సాధికారిత**

**- ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం**

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 8 ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్‌హాల్‌లో ప్రభుత్వం తరపున నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవంకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ కనీవినీ ఎరుగని రీతిలో తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు వంటింటికే పరిమితం చేసిన పాలకులు ఇప్పుడు అన్ని రంగాలలో పురుషులతోపాటు మహిళలు సమానంగా రాణిస్తున్నారనా న్నరు. సిఎం మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత ్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణప్రభుత్వం పని చేస్తుందన్నారు. కరోనా కాలంలో ఉద్యోగులు చేసిన కృషి మరువలేనిదని, ప్రతిశాఖలో మహిళలు ఎంతగానో కష్టించి పని చేశారన్నారు. రాష్ట్రాన్ని వైద్యం రంగంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టేందుకు అందరం కృషి చేయాలన్నారు. సమాజంలో మహిళలను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని, ఎంతటివారిపైన అయినా కఠిన చర్యలు తీసుకునేలా సిఎం కెసిఆర్ ప్రత్యేక చట్టాలను తీసుకువచా ్చరని గుర్తు చేశారు. అనంతరం మహిళ ప్రజాప్రతినిధులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నియోజకవర్గవ్యాప్తంగా మహిళలకు వడ్డీలేని రుణాల కింద రూ.12కోట్ల 41లక్షలు, శ్రీనిధి పథకం ద్వారా రూ.36కోట్ల 34లక్షల 65వేల చెక్కులను, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 60మంది లబ్దిదారులకు రూ.60లక్షల 69వేల 60ల చెక్కులను అందజేశారు.

# దామరచర్ల నూతన తహసిల్దార్‌గా జి.గణేష్

దామరచర్ల మార్చి 8 ప్రభాతవార్త



దామరచర్ల మండల నూతన తహసిల్దార్‌గా జి.గణేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అక్రమ కబ్జాలకు, వివాదాలకు నెలవుగా ఉన్న దామరచర్ల మండలంలో గతంలో పని చేసిన తహసిల్దార్ రాజు రాత్రికి రా త్రే బదిలీపై వెళ్లిపోవడంతో గత 8నెలలుగా తహసిల్దార్ సీటు ఖాళీగా దర్శనమిస్తుండగా డిప్యూటి తహసిల్దార్ ఇంఛార్ ్జగా వ్య వహరిస్తూ వస్తున్నారు. ఇక్కడ పని చేసేందుకు పలువురు అధికారులను కేటాయించినప్పటికీ ఇక్కడ మాత్రం చేయమంటూ వెనకడుగు వేసిన నేపధ్యంలో దీనిపై వార్త పత్రికలో కథనాలు వెలువడిన నేపధ్యంలో ఎట్టకేలకు చండూరులో పని చేస్తున్న జి.గణేష్‌ను బదిలీచేసి దామరచర్లకు కేటాయించారు. గతంలో ఈయన ఇక ్కడ తహసిల్దార్‌గా విధులు నిర్వహించిన అనుభవం ఉండటంతో మండలంపై పూర్తి అవగాహన కలిగి ఉన్నారు. అందరి సహకారంతో విధులను నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఇకనైనా మండలంలోని అ క్రమ కబ్జాలకు తెరపడుతుందా అని ప్రజలు ఆశాభావ ం వ ్యక్తం చేస్తు ్తన్నారు.

# దేశ గౌరవ ప్రతిష్టలు పెంచేందుకు మహిళలు ధైర్య సాహసాలతో కృషి చేయాలి

**- ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు**

మేళ్ళచెరువు మార్చి 8 ప్రభాతవార్త



స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో బుధవారం సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి సరస్వతి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల ప్రారంభ సభలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో భారతదేశ గౌరవ ప్రతిష్టలు పెంచేందుకు మహిళలంతా ధైర్య సాహసాలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. పురుషులంతా మహిళలను గౌరవించాలని, మహిళలు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహకరించాలని, సమాజంలో మహిళలను అగౌరవపరచవద్దని, మహిళల పట్ల చిన్న చూపు చూడకూడదని అన్నారు. బాలికలంతా క్రమశిక్షణ, శ్రద్ధ పట్టు ్టదలతో చదువుకోవాలని, పాఠశాలల్లో, కాలేజీలలో బాలికలు ధైర్య సాహసాలతో, క్రమశిక్షణతో ఉండాల ని, క్షణికావేశాలకు గురికావద్దని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో మహిళ శక్తి ముందుండాలని పిలుపునిచ్చారు. వేడుకలలో భాగంగా కేక్ కట్ చేశారు. సర్పంచ్ దంపతులు మహిళలందరికీ భోజనం ఏరా ్పటు చేసి అందరినీ శాలువాలతో సత్కరించారు. ఈ కార్య క్రమాలలోఇర్ల రోజారమణి, నారాయణరెడ్డి, బుస్సా లక్ష్మి శ్రీనివాసరావు, త్రిపురం వెంకట రమణ, సాముల ఉమ, చినపంగు శైలజ, బుస్సా పద్మ, సాతులూరి సరిత, త్రివేణి, ముడెం సబిత, మునగాల హైమావతి, కర్నాటి పద్మ, మార్తాల శంకరమ్మ, ఉల్లి ప్రియాంక, శ్రీలత, వెంకటనర్స మ్మ, కర్నాటి విజ యలక్ష్మి, పద్మ, సువర్ణ, కళమ్మ, విజయ, మంగమ్మ, దివ్య, శ్రీలక్ష్మితోపాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మహిళ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు పోతున్న బారాస సర్కార్

దామరచర్ల మార్చి 8 ప్రభాతవార్త



మహిళ అభివృద్ధే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం దూసుకుపోతుందని డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లాల వైస్ చైర ్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ సమాఖ్యలకు ప్రభుత్వం అందించిన రుణాల వడ్డీ బకాయిలను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళ సమాఖ్యలకు వడ్డీ లేని రుణాలు అందజేసిన ప్రభుత్వం బకాయిలను జమ చేయడంలో ఆలస్యమైనప్పటికీ ఎట్టకేలకు రూ.750 కోట ్ల రుణాలను విడుదల చేయగా దామరచర్ల మండలానికి రూ.32.05 కోట్లు విలువ గల చెక్కులను పొదుపుసంఘాల లీడర్లకు అందజేయడం జరిగిందనా ్నరు. ఇప్పటికే మహిళ అభివృద్ధి కోసం అనేక పథకాలతో ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. అనంతరం మహిళ ప్రజా ప్రతినిధులను, అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కుందూరు వీరకోటిరెడ్డి, ఎండివో కృష్ణమూర్తి, ఎంపిపి దీరావత్ నందిని, జడ్‌పిటిసి ఆంగోతు లలితహాతీరాం, మండల మహిళ సమాఖ ్య అధ్యక్షురాలు లక్ష్మి, ఏపిఎం దిలీప్‌కుమార్, సిసిలు పల్లా శ్రీను, శంకర్‌నాయక్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మి తిరుపతమ్మ నాటక ప్రదర్శన

మేళ్ళచెరువు మార్చి 8 ప్రభాతవార్త



మండలంలోని వేపలమాదారం గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామివార్ల కళ్యాణమహోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమాలలో భాగంగా బుధవారం శ్రీకనకదుర్గ నాట్యకళామండలి వారిచే శ్రీలక్షి ్మ తిరుపతమ్మ తల్లి జీవితచరిత్ర నాటక ప్రదర్శన, చెన్నకేశవ నాట్యకళామండలి వారిచే బాలనాగమ్మ నాటక ప్రదర్శన కార్య క్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు, అభిషేకములు, భజనలు, గు డిసేవలు, కోలాట ప్రదర్శనలు కన్నుల పండువగా జరిగాయి. నాలుగు పండ్ల సైజు, ఆరుపండ్ల సైజు ఎద్దుల పం దెములు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమాలలో అమరనాయిని కొండల్‌రావు, షేక్ మస్తాన్, రామిశెట్టి శ్రీనివాసరావు, కరె ్న గురవారెడ్డి, అచ్చిరెడ్డి, పకీరారెడ్డి, సతీష్‌రావు, శివారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీను, కనకయ ్య, రామయ్యతోపాటు ప్రజా ప్రతినిధులు, ధర్మకర్తలు, జాతరకమిటీలసభ్య లు, భారీ సంఖ ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాడపల్లి క్షేత్రంలో ఎస్‌పి దంపతుల ప్రత్యేక పూజలు

దామరచర్ల మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని ప్రసిద్ధిగాంచిన సంగమక్షేత్రమైన వాడపల్లిలో బుధవారం జిల్లా ఎస్‌పి అపూర్వరావు దంపతులు ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఇటీవలే జిల్లా పోలీస్‌బాస్‌గా బాధ్యతలు చేపట్టిన ఆమె వాడపల్లి వద్ద పవిత్ర కృష్ణా మూసీ సంగమక్షేత్రంలో వెలసిన శ్రీమీనాక్షి అగస్త్యేశ్వరస్వామి, శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయాల విశిష్టతను తెలు సుకొని దర్శించుకునేందుకు భర్తతో కలిసి వచ్చారు. ఎస్‌పి దంపతులను ఆలయ కమిటి పూజారులు సాదరంగా ఆ హ్వానించారు. అనంతరం అర ్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మొట్టమొదటిసారి దేవస్థాన సందర్శనకు వచ్చి ఎస్‌పి దంపతులను వాడపల్లి సర్పంచ్ సిద్దయ ్య, చైర్మన్లు కొండూటి బుజ్జి, మిరా ్యలగూడ డిఎస్‌పి




వెంకటగిరిలు శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్ర మంలో రూరల్ సిఐ ఎం.సత్యనారాయణ, ఎస్‌ఐ రవికుమార్, బుల్లెట్ ఆనంద్, ఆశీర్వాదం తదితరులున్నారు.

# సాయుధ రైతాంగ పోరాట నాయకుల సమావేశం

నేరేడుచర్లరూరల్ మార్చి 8 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన ్న గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట నాయకురాలు రంగక్క ఎలియాస్ కొణిజేటి సత్యవతి ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు దొడ్డా నారాయణరావును బుధవారం పెంచికల్‌దిన్నలోని తన నివాసగృహంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటిసభ్యుడు ధనుంజయనాయుడు, రావుల సత్యం పాల్గొన్నారు.



# కెసిఆర్ ప్రభుత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలి

**వేములపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**

ఆడపిల్లలు తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుంచి జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సర్వతోముఖాభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళలను



కడుపులో పెట్టుకున్న కెసిఆర్ మహిళలు మనస్సులో పెట్టుకుని పది కాలాల పాటు అధికారంలో ఉండేలాగా నిలచి ఆశీర్వదించాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డా.సుచరిత అన్నారు. అనంతరం మహిళ దినోత్సవం



సందర్భంగా మహిళ ప్రజాప్రతినిధులు, అధికారులను ఆయన శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుట్టల సునీత, జడ్పీటిసి ఇరుగు మంగమ్మ, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని, ఎంపిటిసి చలబట్ల చైతన్య, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, ఉపసర్పంచ్ అమిరెడ్డి పద్మ,ఆయుష్ వైద్యురాలు డా. చందన సిబ్బంది పద్మ, శ్రీనివాస్, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గులపల్లిలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

**మాడ్గులపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళ దినోత్సవం స్ఫూర్తితో మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించి మరో ముందడుగు వేయాలని మాడ్గులపల్లి ఎంపిపి పోకల శ్రీవిద్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మహిళ సంఘాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుక్కడం ఎంపిటిసి బట్టు రాధ, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఉషారాణి, ఎపిఎం నిజామోద్దీన్, సీసీలు నాగయ్య, సైదులుతో పాటు అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ సంఘం అధ్యక్షులు, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులకు సన్మానం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ప్రజాప్రతినిధులకు, మహిళా నాయకులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చందర్‌గౌడ్ మాట్లాడుతూ .. మహిళలు సృష్టికి మూలం అని, రాజకీయాల్లో కూడా మహిళలు చైతన్యం అయ్యి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీప్రకాష్, పట్టణ ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, సర్పంచ్‌లు గణగాని మాధవి, మల్లేష్‌గౌడ్, పంజాల సుమతి శ్రీనివాస్‌గౌడ్, కల్వల రాములమ్మ అంజయ్య, మహిళా ఉపాధ్యక్షురాలు నాయిని శశికళ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పుట్ట నిర్మల నర్సిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తవిటి లక్ష్మి, పట్టణ మహిళ అధ్యక్షురాలు తవిటి పద్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేడి రామనర్సయ్య, కోరే భిక్షపతి, రాంబోజు భానుప్రకాష్, గడ్డం దశరథ, గౌడ్, గణగాని మల్లేష్‌గౌడ్, పుట్ట నర్సిరెడ్డి, ప్రతికంఠం శంతన్‌రాజ్, కోరే వెంకన్న, గోట్టేటి శ్రీను, తవిటి వెంకటేశ్వర్లు, పంజాల శ్రీనివాస్, దుంప పరుశురాములు, యాస మహేందర్‌రెడ్డి, కదిరే నవీన్,వెంకటరెడ్డి, నగేష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ చైతన్యమే దేశానికి అభివృద్ధి

**దామరచర్ల మార్చి 8 ప్రభాతవార్త**




మహిళమణులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిన రోజు దేశం పురోగమిస్తుందని సిపిఎం నాయకులు మాలోతు వినోద్, భైరం దయానంద్‌లు అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర భంగా బుధవారం వివిధ రంగాల మహిళ కార్మికులను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికీ మహిళలపై వివక్ష, పలురకాల దురాగతాలు పెరుగుతునా న్నయని అన్నారు. ఇప్పటికైనా మహిళలు తమపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించి అని న్న రంగాలలో ముందుకు దూసుకుపోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె.సుభానీ, కరీమున్నీసా, దుర్గయ్య, నాగయ్య, సావిత్రమ్మ,సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నల్లా అరుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా కే.ఆర్.భవన్ ముందు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. దేశ అభివృద్ధికి మహిళల సాకారంతో ఎంతగానో కృషి చేస్తున్నారని దేశంలోని అన్ని పార్టీలు ఎన్నికల ముందు వాగ్ధానం చేసి మహిళల కోసం ఏ ఒక్కడూ కూడా పరిష్కరించలేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్న మహిళల జీవితాల బతుకులు మారవచ్చా లేక .. నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్ ధరలు పెంచుతూ మహిళా లోకాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళా దినోత్సవం సందర్భంగా నైనా ప్రభుత్వాలు మేల్కొని మహిళలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యదర్శి తొంటెం మాధవి, మహిళా సమాఖ్య కౌన్సిల్ సభ్యులు బోడె ఉపేంద్ర, బోడ లక్ష్మి, చిప్పలపెల్లి ప్రతిభ, చిప్పలపెల్లి లక్ష్మి, నల్ల పుష్ప, చాపల ఐలమ్మ, అన్నెపు ఉమ, పెండెం మమత, ఎం.డీ.రజియ, గొలుసుల పిచ్చమ్మ, జంగా జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

**వలిగొండ, ప్రభాతవార్త :**



వలిగొండ మండలంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు డేగల పాండు యాదవ్ నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామి, ఎంపీటీసీ పలుసం రమేష్, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**మేళ్ళచెరువు మార్చి 8 ప్రభాతవార్త**

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్ కాలనీలో బుధవారం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జా తీయ మహిళ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ అ నూరాధ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, మనోనిబ్బరంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలను వైభవంగా నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాలలో క్లబ్ ప్రధాన కార్యదర్శులు లావణ్య, లక్ష్మితోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఎంపీపీ రచ్చ కల్పన**

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారత సార్ధకమవుతుందని మోత్కూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కల్పన లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పార్టీ మట్ల ఉన్నత పాఠశాలలో జరిగిన మహిళా



దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యా, వైద్యం, వ్యాపారం, రాజకీయం తదితర రంగాల్లో మహిళలు పురుషులకు దీటుగా రాణించాలని కోరారు. చట్టసభలో ముప్పై మూడు శాతం ఉన్న రిజర్వేషన్లను వినియోగించుకుని రాజకీయ రంగంలో రాణించాలని అప్పుడే మహిళా సమస్యలను చర్చించేందుకు అవకాశం ఉంటుందని మహిళల పట్ల వివక్ష తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తదుపరి గ్రామ మాజీ మహిళా సర్పంచులు రేగటి మల్లమ్మ, వార్డు మెంబర్లు రాచకొండ ఉమా, రచ్చ స్వరాజ్యం, బండ పద్మజ, విద్యార్థుల తల్లులను, పాఠశాల పూర్వ విద్యార్థులు ఎగమాటి మానస, షాఫ్టేరన ఇంజనీర్ షేక్ జాను, పాఠశాల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నె అగ్గి రాములు, లింగమల్లు, కృష్ణ, ఉప్పలయ్య, నరేష్, మహిళా ఉపాధ్యాయులు స్వప్న, రామానుజమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా ముగ్గురికి గాయాలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మండలం అనాజిపురం గ్రామశివారులో మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కాషవాడ కాలనీకి చెందిన వారు చౌటుప్పల్ పోయి వస్తుండగా అనాజిపురం వద్ద ఆటో బోల్తా పడి ముగ్గురికి గాయాలు అయ్యాయి. కమాన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబసభ్యులు హైద్రాబాద్‌కు తరలించినట్లు తెలిపారు.



# ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి, మార్చి 8 ప్రభాతవార్త

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య మహిళ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందున మహిళలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సమగ్ర ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి సూచనల మేరకు వైద్య ఆరోగ్యశాఖ సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందిస్తుందన్నారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.



మొదటి దశలో ఎంపిక చేసిన 100 ఆరోగ్య కేంద్రాల్లో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపిక కావడం అభినంద నీయమన్నారు. ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని మహిళ లందరూ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు పూర్తిగా నయం అయ్యే వరకు వైద్య సేవలు అందించబడతాయన్నారు. ఆసుపత్రుల్లో మహిళలు సేవలు పొందేందుకు వీలుగా ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, ఆర్డీవో కిషోర్‌కుమార్, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, ఎంపిపిలు చుండూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి, చింతా కవితారెడ్డి, వైస్ ఎంపిపి మల్లెల రాణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వైద్య సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మన ఊరు - మన బడికి రూ. 5.96 కోట్లు మంజూరు

నడిగూడెం, మార్చి 8 ప్రభాతవార్త



కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం, మునగాల, మోతె మండలాల్లో మన ఊరు – మన బడి పథకం కింద పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు రూ. 5.96 కోట్లు మంజూరైనట్లు పంచాయితీరాజ్ డీఈ పాండునాయక్ తెలిపారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడి పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలోని బృందావనపురం, నడిగూడెం, సిరిపురం, వల్లాపురం, తెల్లబెల్లి, రత్నవరం, రామాపురం గ్రామాల్లోని పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. మునగాల మండలంలో రూ. 2.24 కోట్ల వ్యయంతో 14 పాఠశాలల్లో పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. మోతె మండలంలో ఉపాధి హామీ పథకం కింద రూ. 1.45 కోట్లు మంజూరు కాగా ఎంపికైన పాఠశాలల్లో టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. నడిగూడెం మండలంలోని బృందావనపురం, సిరిపురం గ్రామాల్లోని పాఠశాలల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, మోతె మండలంలో పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తిగావించేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రోజు తనిఖీలు చేపట్టి పనులు వేగవంతం చేయనున్నట్లు ఈ మేరకు అధికారులు, సర్పంచ్‌లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రంగారావు, మన ఊరు – మన బడి స్పెషల్ ఏఈ వసంత, మహ్మద్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, మార్చి 8 ప్రభాతవార్త

వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రాన్స్‌కో ఏఈ మౌనికను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూత్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బెలిదే భరత్, ఉప్పల నవీన్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి యాదా కిరణ్, శేఖర్, రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, కార్యదర్శి పైడిమర్రి సతీష్, బండారు శ్రీనివాసరావు, నాగ అఖిల్, ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవీటి భరత్ చంద్ర, సాయి సంతోష్, సాయిరాం, క్లబ్ సభ్యులు తదితరులు



పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ ఎలక్ట్రిసిటీ బోర్డులో జూనియర్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కొత్తా నాగలక్ష్మిని శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న గీత, క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్న రేపాల అలేఖ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్‌బాబు, ప్రధాన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాదరావు, చల్లా విజయశేఖర్, పబ్బా గీత, యాదా రాణి, గరిణె శ్రీధర్, పైడిమర్రి సతీష్, చల్లా లక్ష్మీనర్సయ్య, ఆదారపు మధుసూదన్‌రావు, వెంపటి రంజిత్, బెలిదె భరత్, ఒరుగంటి పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నడిగూడెం, మార్చి 8 ప్రభాతవార్త



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను పట్టుశాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్స్ ఎ. రవికృష్ణ, రేణుక పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి మాట్లాడుతూ మహిళా దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు. నేర్పు, ఓర్పు, శాంతి, సహనానికి ప్రతిరూపం మహిళ అన్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు సమాజంలో గుర్తింపు తెచ్చుకుని ముందుకు సాగుతున్నారన్నారు. హక్కులకై ఐక్యంగా ఉద్యమించిన మహిళలు ఆశించిన లక్ష్యాలను సాధిస్తున్నారన్నారు. అదే విధంగా స్థానిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో మహిళా డైరెక్టర్లను సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, డైరెక్టర్లు ఘనంగా సన్మానించారు.

# మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి

కోదాడ టౌన్, మార్చి 8 ప్రభాతవార్త



మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా రక్షణ కల్పించినట్లయితే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తామెక్కడా తక్కువ కాదని అత్యధికంగా అభివృద్ధిలో దూసుకుపోతున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. సమయపాలనతో క్రమశిక్షణ కలిగి నిరంతరం అభ్యసన చేసేన మహిళ ఉన్నత శిఖరాలను అధిరోహించగలదన్నారు. మొట్టమొదటిగా దేశంలో చదువులో సావిత్రిబాయి పూలే త్యాగంలో రమాబాయి పోరాటంలో, ఝాన్సీరాణి, చాకలి ఐలమ్మ, ప్రేమలో మదర్ థెరిస్సా ఇలా చెప్పుకుంటూ పోతే నాటి నుండి నేటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు మహిళలు దేశాభివృద్ధిలో అగ్రగాములుగా నిలుస్తున్నారన్నారు. కరోనా సమయంలో సేవలందించిన మున్సిపల్ మహిళా సిబ్బందికి, వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు సామినేని ప్రమీల, గుండపునేని పద్మ, తిపిరిశెట్టి సుశీల, లంకెల రమాదేవి, కర్రి శివ, కోల ప్రసన్న, మున్సిపల్ అధికారులు, రిసోర్స్ పర్సన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశ్రమ నిర్వాహకురాలికి సన్మానం


మునగాల, మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాథ ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మను సామాజిక ఉద్యమకారులు, డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఆమె చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి స్వీటు తినిపించి ఘనంగా సన్మానించారు. ఈ ఇందిర అనాధాశ్రమం పేరిట ఎంతో మంది వృద్ధులు, మానసిక, శారీరక వికలాంగులను చేరదీసి వారికి సేవ చేస్తున్న విజయమ్మ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చెరువుపల్లి లింగయ్య, కొంపల్లి సతీష్, జహీదా, శ్రీలత, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం మహిళా అధ్యక్షురాలు కాతోజు నాగమణి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తడకమళ్ళ శ్రీనివాసచారి, ముత్యాల సత్యనారాయణచారి, నాగేంద్రచారి, ఇనుగుర్తి వీరాచారి, బాణాల మల్లాచారి, ముత్యాల ధనమ్మ, మంగమ్మ, సంధ్య, జయప్రద తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్‌విండో చైర్మన్, డైరెక్టర్ల సంతాపం

నడిగూడెం, మార్చి 8 ప్రభాతవార్త



స్థానిక వ్యవసాయ పరపతి సంఘంలో అటెండర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన లింగనబోయిన రాములు బుధవారం మృతి చెందడంతో సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, డైరెక్టర్లు సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించినట్లు చైర్మన్ రమేష్ తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక వ్యక్తి కెసిఆర్

**కోదాడ రూరల్, మార్చి 8 ప్రభాతవార్త**

మహిళా సంక్షేమానికి పాటుపడిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం తరపున నిర్వహించిన ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలకు వడ్డీ లేని రుణాల కింద రూ. 13.56 కోట్లు, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన 81 మందికి రూ. 40 లక్షల చెక్కులను, శ్రీనిధి పథకం ద్వారా రూ. 35,80,49,000 చెక్కులను పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా 113 మందికి రూ. 1,53,13,138 విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడా కనీవిని ఎరుగని రీతిలో తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



గత పాలకులు మహిళలను వంటింటికే పరిమితం చేయగా కెసిఆర్ నేతృత్వంలో ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలోల పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. సీఎం కెసిఆర్ మహిళల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. ఆడబిడ్డ పెళ్లికి సహాయం, పుట్టిన బిడ్డ నుండి ఇంటికి చేర్చే వరకు దేశంలో మహిళలకు ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పథకాలు అమలవుతున్నాయన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, నేల మీద నుండి అంతరిక్షంలోకి వెళ్లే దాక మహిళలదే ఆధిపత్యం నడుస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమం ఫలం ప్రజలకు సమృది ్గా అందుతున్నాయన్నారు. పేదింటి ఆడపడుచులు పెళ్లిళ్లకు లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉత్తమ మహిళలందరినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పీటీసిలు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అన్ని స్థాయిల అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**అనంతగిరి, మార్చి 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా ఉద్యోగస్తులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుండాలన్నారు. భవిష్యత్ తరాలు ముందుకెళ్లడానికి ఊపిరినందిస్తున్న నారీమణుల స్థానం ప్రపంచంలో వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు చుండూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి, చింతా కవితారెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్, ఆర్డీవో కిషోర్‌కుమార్, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న, వైస్ ఎంపిపి మల్లెల రాణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వైద్య సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**నడిగూడెం, మార్చి 8 ప్రభాతవార్త**



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ ఎం. ఏడుకొండలు విద్యార్థులకు నేరాలు జరిగే విషయమై వివరించారు. ప్రతి ఒక్కరు ఈ నేరాల విషయంలో అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజు రోజుకు నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృతి చేశారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున 10వ తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో చదువుకుని పరీక్షలకు హాజరు కావాలన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సుధాకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్స్ రవికృష్ణ, రేణుక, ఉపాధ్యాయులు ఎ. వెంకటేశ్వర్లు, వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మునగాల, మార్చి 8 ప్రభాతవార్త**




మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బుధవారం ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినిలు, మహిళా సిబ్బందికి పాఠశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పూసపాటి సైదులు, లక్ష్మీనారాయణ, మీర్‌సాహెబ్, ఆర్‌విఆర్ ప్రసాద్, సంతోష్, కృష్ణమోహన్, గంగాధర్, గోపాలరావు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డులకు ఎంపిక

**నడిగూడెం, మార్చి 8 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పశు వైద్యాధికారి బి. అఖిల జిల్లా స్థాయి మహిళా ఉత్తమ డాక్టర్‌కు ఎంపికైంది. బృందావనపురం, అంగన్‌వాడీ కేంద్రం - 2 టీచర్ కె. స్వరూపారాణి ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌గా ఎంపికైంది. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా వారు ఉత్తమ అవార్డులను అందుకున్నారు. విధి నిర్వహణను చిత్తశుద్ధితో నిర్వహించిన ఫలితంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను తమకు అవార్డు లభించిందన్నారు. అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం ప్రకటించారు.

## ఆరోగ్య తెలంగాణ సాధనే ప్రభుత్వ లక్ష్యం

**కోదాడ రూరల్, మార్చి 8 ప్రభాతవార్త**

ఆరోగ్య తెలంగాణ సాధనే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా మంజూరైన డయాలసిస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయాలసిస్ సేవలు అందించడంలో తెలంగాణ ఛాంపియన్ అన్నారు. డయాలసిస్ పేషెంట్లకు తెలంగాణ ప్రభుత్వం కొండంత అండ ఇస్తుందని, ఆయన అన్నారు. రోగం రాకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల్లో ఎక్కువగా బిపి, షుగర్ వస్తున్నాయని ప్రాథమిక దశలో గుర్తించి మందులు ఇస్తుందన్నారు. పేదలకు అత్యున్నత వైద్యం నేడు తెలంగాణలో, కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో అందుతుందన్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలో ప్రజలకు



అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో కోదాడ వైద్యశాలలో సమస్యలన్నింటిని పరిష్క రిస్తామన్నారు. గత పాలకవర్గాలు ప్రభుత్వ వైద్య శాలలను నిర్వీర్యం చేశాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు, ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పి స్తున్నా మన్నారు. వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, ప్రభుత్వ వైద్యశాలల్లో సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలన్నారు. రోగులకు అందించే చికిత్స పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు కవితా రెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సూపరింటెండెంట్ రజిని, డాక్టర్ కొత్తపల్లి సురేష్, సురేష్, నారాయణ, డాక్టర్ భావాసింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, చందు నాగేశ్వరరావు, మేదర లలిత, షఫీ, గుండెల సూరి, బెజవాడ శ్రవణ్, మదార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**అనంతగిరి, మార్చి 8 ప్రభాతవార్త**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. బుధవారం మండలంలోని శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యతోనే సామాజిక చైతన్యం వస్తుందన్నారు. మహిళా ఉపాధ్యాయినిలు బాలికల విద్య పట్ల శ్రద్ధ చూపి వారికి మార్గదర్శకంగా నిలవాలన్నారు. సావి త్రిబాయి పూలే ఆశయాలను సాధించాలన్నారు. ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు ఎదగాలన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలు సుజాత, జయ, మంగమ్మ, ఆర్. విజయలక్ష్మి, ఏజెన్సీ నిర్వాహకులు నాగమణి, జాన్‌బీలను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను గడప గడపకు తెలియజేయాలి

**నడిగూడెం, మార్చి 8 ప్రభాతవార్త**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరవేయాలని కోదాడ నియోజకవర్గ వైఎస్ఆర్‌టిపి ఇంచార్జి పచ్చిపాల వేణుయాదవ్ అన్నారు. నడిగూడెంలో బుధవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ పథకాలు తిరిగి ప్రతి ఇంటికి చేరాలని, వైఎస్ఆర్‌టిపి అధినేత్రి షర్మిలతోనే సాధ్యమవుతుందన్నారు. వివిధ పార్టీల నాయకులు వైఎస్ఆర్ పార్టీలోకి స్వచ్ఛందంగా వచ్చి చేరుతున్నారన్నారు. గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామారావు, ఎస్‌కె రహీం, లక్ష్మీ నర్సింహారెడ్డి, రవి, శ్రీకాంత్‌రెడ్డి, పవన్, లక్ష్మయ్య, వంశీ, వెంకన్న, వీరబాబు, చారి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**చిట్యాల, మార్చి 8 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తూ వారికి సమున్నత అవకాశాలు కల్పిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. మహిళా సాధికారతలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కళ్యాణలక్ష్మి పథకాన్ని దేశం యావత్ ఆసక్తిగా ఎదురుచూస్తుందన్నారు. ఆడబిడ్డల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్కే దక్కుతుందన్నారు. గర్భిణీ స్త్రీల కోసం సరికొత్త కార్యక్రమం అందించడం, అంగన్‌వాడీలకు జీతాలు పెంచిన ఘనత కెసిఆర్‌దేనని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆరోగ్య పరీక్షలకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కానుకగా ఇచ్చిన రూ. 3.48 కోట్ల రాయితీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను, ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకటరెడ్డి, గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ, ఎంపీడీవో లాజర్, మున్సిపల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, వివిధ గ్రామాల మహిళా సర్పంచ్‌లు, మహిళా ఎంపిటిసిలు, మహిళా అధికారులతో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిట్యాల రూరల్, మార్చి 8 ప్రభాతవార్త**



పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో అర్హులందరినీ చేర్పించేందుకు ప్రతి గ్రామంలో నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు అన్నారు. మండలంలోని వేంబావి, ఎలికట్టె గ్రామాల్లో బుధవారం ఆయుష్మాన్ భారత్ పథకం నమోదు కేంద్రాలను ఆయన ప్రారంభించి గ్రామస్తులకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్‌లో చేరేందుకు ఈకేవైసీ చేయించుకుని ఉచితంగా కార్డును పొందవచ్చని తెలిపారు. ఈ కార్డు ద్వారా 1665 రకాల రోగాలకు ఏ ఆసుపత్రి లోనైనా రూ. 5 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు సిద్దగాని అశోక్, గుడిపాటి సందీప్, మత్స్యగిరి, ఈదుల పవన్, పామనగుండ్ల వెంకన్న. గురిజ వెంకన్న, పామనగుండ్ల నర్సింహ, ఒర్సు శంకర్, గుణగంటి వెంకన్న, ఉయ్యాల మల్లేష్, గురిజ అశోక్, పాలకూరి వెంకన్న, అంజయ్య, లింగస్వామి, నర్సింహ, రవి తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ గౌడ్‌ను కోల్పోవడం పార్టీకి తీరనిలోటు: పీవీ శ్యాంసుందర్

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ మండల యువ మోర్చా అధ్యక్షుడు తుర్కపురం గ్రామ నివాసి పొన్నగాని రవీందర్ గౌడ్ ఆకస్మాత్తుగా తాడిచెట్టుపై నుండి కింద పడి చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు పీవీ.శ్యాంసుందర్ రావు వారి నివాసానికి విచ్చేసీ రవీందర్ మృతదేహంపై భారతీయ జనతా పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీరితోపాటు రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, సుదాగని హరిశంకర్ గౌడ్, ఆలేరు అసెంబ్లీ ఇంచార్జి చిరిగే శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శులు నాతి బిక్షపతి, కళ్లెం రవీందర్, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, బొట్ట కృష్ణయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, బండారి సత్యనారాయణ్త్ర, బండి ఉప్పలయ్యా, నరామ్ముల లింగయ్య, దయ్యాల కుమార్, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, శేకర్‌రెడ్డి, లింగయ్య, శ్రీహరి, సహదేవు, సంతోష్, నరేష్, వినయ్, మనికాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ సుగుణకు సన్మానం

**నేరేడుచర్లరూరల్ మార్చి 8 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ సుగుణను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార ్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు తగవు

**చిట్యాల, మార్చి 8 ప్రభాతవార్త**

భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై పున్నా కైలాష్‌నేత వ్యాఖ్యలు చేయడం తగదని తక్షణమే క్షమాపణ తెలపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కోమటిరెడ్డిపై ఆయన చేసిన వ్యాఖ్యలు, భాష చాలా బాదాకరంగా ఉన్నాయని, కార్యకర్తలు ధైర్యం కోల్పోయేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏళ్ల వెంకట్‌రెడ్డి, కట్టంగూరు మల్లేష్, ఇబ్రహీం, జంపాల వెంకన్న, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలి

**చిట్యాల, మార్చి 8 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో పేర్లు నమోదు చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డు ఉచిత నమోదు కార్యక్రమమన్నారు. ఈ కార్డు ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్సలు పొందవచ్చని తెలిపారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త**



మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి అన్నారు. స్థానిక అమ్మా..నాన్న అనాథ ఆశ్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్‌సి వైద్యాధికారిణి డా॥ అలివేలు, పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. అనాథ మహిళలకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్, మస్కు నర్సింహా, కత్తుల పరమేష్, కత్తుల నర్సింహా, దోనూరి కృష్ణారెడ్డి, రమేస్, పరమేష్, పిల్లలమర్రి సాయి, రవి, గిరి తదితరులున్నారు.

## వైభవంగా అమ్మవారి ఆలయంలో వార్షిక మహోత్సవం

**చిట్యాల, మార్చి 8 ప్రభాతవార్త**



పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో బుధవారం 20వ వార్షికోత్సవ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు వాసుదేవశర్మ ఆచార్యత్వంలో పూజా కార్యక్రమాలను మున్సిపల్ చైర్మన్ చిన వెంకట్‌రెడ్డిలు ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరి, ఎంపీపీ కొలను సునీత వెంకటేశంగౌడ్, చైర్మన్ శీల సత్యనారాయణ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిట్ట శేఖర్, వనం వెంకటేశ్వర్లు, మండే సైదులు, గుండవైన సైదులు, బెల్లి సత్తయ్య, జిట్ట బొందయ్య, కోనేటి కృష్ణ, పందిరి గీత, జమల శ్రీనివాస్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, మాధవరెడ్డి, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, కల్లూరు మల్లారెడ్డి, రుద్రారపు భిక్షపతి, ఇమ్మడి వెంకన్న, రెమడాల లింగస్వామి, మౌనిక, శేఖర్, దాసరి నరసింహ, గంట్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మహిళా సిబ్బందికి వెంటనే వేతనాలు ఇవ్వాలి

**చిట్యాల రూరల్, మార్చి 8 ప్రభాతవార్త**

గత మూడు నెలల నుండి గ్రామపంచాయితీ సిబ్బందికి జీతాలు లేక ఇల్లు గడవడమే కష్టంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వార్డు సభ్యులు మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ వైపు మహిళా సంబరాలు జరుపుకుంటుండగా మరో వైపు వెలిమినేడు గ్రామపంచాయితీ మహిళా సిబ్బందికి వేతనాలు రాకుండా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిని పట్టించుకోకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పేరున ప్రచార ఆర్భాటాల కోసం సన్మానాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే మహిళలపై ప్రభుత్వానికి ఏ మాత్రం గౌరవం ఉన్నా సిబ్బంది వేతనాలు వెంటనే ఇవ్వాలని, అలాగే ఇకపై వేతనాలు సక్రమంగా వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## మున్సిపాలిటీ కార్మికులకు చీరెల పంపిణీ

**చిట్యాల, మార్చి 8 ప్రభాతవార్త**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం ఆధ్వర్యంలో చిట్యాల మున్సిపాలిటీ సిబ్బందికి చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు గ్రామ సర్పంచ్ మల్లమ్మ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, బట్టు ఐలేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, సల్ల రాజు, జిట్టా భిక్షం, ఎద్దులపూరి కృష్ణ, జిట్టా సైదులు, జిట్ట శేఖర్, అమరోజు నవీన్ తదితరులు ఉన్నారు.

## కవితకు ఈడీ నోటీసులు బిజెపి కక్ష సాధింపు చర్యే

**చిట్యాల, మార్చి 8 ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ నోటీసులు జారీ చేయడం బిజెపి కక్ష సాధింపు చర్య అని తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లును పెట్టాలని డిమాండ్ చేస్తూ శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత ఈ నెల 10వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించతలపెట్టిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ఉపయోగించి నోటీసులు ఇవ్వడం కవితపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:
ఆహారపు అలవాట్లలో చాలా మార్పు వచ్చిందని దానితో అనేక వ్యాధులకు గురవుతున్నారని, దీనిని గమనించిన మన మహిళలమే పోషకాలతో కూడిన చిరుధాన్యాలను పండించి ఆహారంగా తీసుకోవాని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని అరుణ్ తేజ్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో ఒంటరి మహిళను చిన్నచూపు చూస్తున్నారని దానిని ఎదుర్కోవడానికి మనమంత సంఘటితం కావాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో మహిళలు అత్యధిక శాతం పనులు చేసినప్పటికీ వారికి రైతుగా గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రసాయన ఎరువులు మందులతో పుడమి అందుకే నేటి పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం తల్లి చేతుల్లో ఉంటుందని, అందుకు మహిళలు ప్రకృతి వ్యవసాయం చేయడం కోసం ముందుకు రావాలని తెలిపారు. ఈ సమావేశానికి ముందు 100 మంది మహిళలతో తుర్కపల్లి వీధులలో ర్యాలీని నిర్వహించి మహిళలను రైతులుగా



గుర్తించాలని స్థానిక తహసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్; ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, పిలుపు సంస్థ డైరెక్టర్ ఎం.అమరేందర్, వ్యవస్థాపకులు ఎం.జనార్ధన్, పిలుపు సిబ్బంది కృష్ణ, మంగమ్మ, కరుణాకర్, వ్యవసాయ క్షేత్రము రవీందర్, రైతు నేస్తం డైరెక్టర్ మాజీ సర్పంచ్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, స్వప్న, మాకోస బుక్కెపరులతోపాటు 100 మంది మహిళలు పాల్గొన్నారు.

## మోత్కూరు పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ

మోత్కూరు, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్‌చంద్ర బుధవారం మోత్కూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను మరియు పోలీసులు నిర్వహిస్తున్న పెట్రోలింగ్‌ను ఎస్సై జానకీరాంరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలను కాపాడడం కోసం పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించబోనని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట రామన్నపేట సీఐ మోతిలాల్, మోత్కూరు ఎస్సై జానకీరాంరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 12న విశ్వభారతి 16 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం

మోత్కూరు ప్రభాతవార్త:



ఈనెల 12న విశ్వభారతి ఉన్నత పాఠశాల మోత్కూరులో చదువుకున్న 16 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు విశ్వభారతి గెట్ టూ గెదర్ కార్యక్రమ కన్వీనర్లు కోమటి మత్స్యగిరి, పురుగుల శ్రీను, సొల్లేటి నరేష్, బొల్లెపల్లి శ్రవణ్, ఎండి.అక్బర్, నల్ల ప్రభు, సొల్లేటి సోమేష్, అవిశెట్టి నాగరాజు, గోడిశాల రవి, కొలిపాక గోపి, కోటమర్తి రమేష్ తెలిపారు. గతంలో ఎక్కడా జరగని విధంగా విశ్వభారతి పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న 16 బ్యాచ్‌ల విద్యార్థులందరిని ఒకే వేదిక మీదకు తీసుకురాబోతున్నామని తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 16 బ్యాచ్‌లకు సంబంధించిన విశ్వభారతి విద్యార్థులు కట్ట ఇందిరాజ్యోతి, చెరుకు మాధవి, పట్వారి సువర్ణ, నోముల రమేష్, వెంపల్ల నర్సిరెడ్డి, ఎడ్ల శ్రీకాంత్, బొడ్డబోయిన ప్రవీణ్, మన్నే కరుణాకర్, కొల శివ, బైరగాని కార్తీక్, నిలిగొండ సతీష్, మల్లెబోయిన సందీప్, నిమ్మల నర్సింహ, పురుగుల నాగరాజు, పురుగుల భాస్కర్, తొట్ల నవీన్, కలీమ్ పాషా, జినుకల మత్స్యగిరి, దొంతోజు శంకర్, పిట్టల సంపత్, గోలుసుల పరమేష్, ఎడ్ల చంద్రశేఖర్, పురుగుల నాగరాజు, పురుగుల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సుకు మహిళలే మూలం.!

అడ్డగూడూరు ప్రభాతవార్త:



సమాజ నిర్మాణానికి మహిళలే మూలమని ఆడవాళ్లు అన్నీ రంగాల్లో రాణించాలని మండలంలోని చౌళ్లరామారంలో నిర్వహించిన మహిళ చైతన్య కార్యక్రమంలో పిలుపునిచ్చారు. సమాజంలో సగ భాగమున్న మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, ఉన్నత స్థాయిలో గౌరవించబడినప్పుడే దేశం అభివృద్ధి సాధించినట్లు చెప్పవచ్చుని సామాజిక మార్పు జరిగినప్పుడే మహిళ భాగస్వామ్యం ఉన్నప్పుడే అది సాధ్యమౌతుందని కమ్మంపాటి కుమార్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని చౌళ్లరామారం గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి, అనంతరం గ్రామంలో ఆయా రంగాల్లో రాణిస్తున్న మహిళలను గుర్తించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. మహిళ అన్ని విధాలా మగవాడికి తోడు నిలుస్తుందని తల్లిగా, చెల్లిగా, ఇల్లాలిగా, ప్రియురాలిగా ఈ సృష్టికి మూలాధారంగా స్త్రీ ఉందని, స్త్రీలను గౌరవించడం సాంప్రదాయద్దంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. జీవితంలో మహిళ పాత్ర వర్ణనాతీతంగా చేర్చుకోవచ్చు, ఈ కార్యక్రమంలో తోట సుజాత, నిరీక్షణ, కవిత, స్వప్న, వార్డు సభ్యులు మౌనిక, సోమనరసమ్మ, నరేందర్ గౌడ్, నర్సింహ, సుధీర్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సన్మానం

మోత్కూరు, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మోత్కూరు పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మహిళా కౌన్సిలర్లు కార్యాలయ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి, మహిళా సంఘాల అధ్యక్షులకు మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి చేతులమీదుగా సన్మానించారు. అనంతరం మహిళలు అందరూ కలిసి మున్సిపల్ చైర్ పర్సన్‌కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కో.ఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, అన్ని వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా టీచర్లకు సన్మానం

తుర్కపల్లి ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్‌లో బుధవారం పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయురాలు సౌజన్య, సునీత, భాగ్య, వాణి, రామలీల, లక్ష్మి, గిరిజ, లాస్య, కావ్య, అరుణ, సంధ్య, రేణుక, మమత, పావని, ఫిరోజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అందరూ ఒకరికొకరు వెన్నుదన్నుగా నిలవాలి

-గ్రామ సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
మహిళా దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం స్థానిక



గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న మహిళా సంఘ బంధం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి, ఆదర్శ మహిళా ఉద్యోగులను, సంఘం లీడర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మాట్లాడుతూ.. మహిళలు ఒకరికొకరు సహకరించుకుంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్యభాస్కర్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్, ఏపీఎం పక్కీరయ్యా, సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, నీడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, క్లస్టర్ కో ఆర్డినేటర్లు వెంకన్న, భాస్కర్, మహిళా సంఘం బంధం అధ్యక్షురాలు సగ్గు సుగుణ, కోల శిరీష, తవిటి అనిత, కోరే పావని, విబికెలు స్వప్న, శిరీష, శ్యామల, సంఘం లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోత్కూరు మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్

మోత్కూరు, ప్రభాతవార్త :



తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరు మున్సిపాలిటీలో స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ గురువారం పర్యటించనున్నారు. వివరాలలోకి వెళ్ళగా ఉదయం 9.30 గంటలకు మోత్కూరులోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరవుతారు. 10 గంటలకు ప్రాథమిక పాఠశాలలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో పాల్గొంటారు. 10.30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 11 గంటలకు మోత్కూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొననున్నారు. 12 గంటలకు మార్కెట్ యార్డులో జరగనునన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో పాల్గొని, 12.30 మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాలులో కంచనపల్లి గ్రామానికి చెందిన షేక్ అజ్జీబాబు కుమార్తె వివాహ వేడుకకు హాజరవ్వనున్నారు. ఆ పార్టీన మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# స్త్రీ పురుష సమానత్వంపై పోరాడుదాం

**ఆత్మకూర్ఎస్, మార్చి 8, ప్రభాతవార్త:**

ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూర్ఎస్ తుమ్మల పెన్పహాడ్, బొప్పారం గ్రామాలలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తమ సమస్యలపై, దాడులు అరికట్టాలని నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు గునగంటి నీలమ్మ, గుండెబోయిన మల్లమ్మలు పాల్గొని మాట్లాడారు. మహిళలపై వారి హక్కులపై గతంలో ఎన్నడూ లేని విధంగా దాడులు, హింస కొనసాగుతున్నాయని, దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని విమర్శించారు. మహిళలు చేసే శ్రమకు గుర్తింపు లేదని తగిన వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల మధ్య కులం, మతం, వర్గం పేరుతో వైరుద్యాలను సృష్టిస్తూ పురుషాధికత్యను ప్రభుత్వాఉ కొనసాగిస్తున్నాయని దుయ్యపట్టారు. స్త్రీని వాడుకోవడం సిగ్గుమాలిన తనమని అన్నారు. మహిళల సమస్యల



పరిష్కారంకై సమాన అవకాశాలకై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి లక్ష్మమ్మ, ఎర్ర జ్యోతి, రాములమ్మ, రమనణ, నర్సమ్మ, ఉప్పమ్మ, జయంతి, పోరెండ్ల ఉపేంద్ర, ఒగ్గు రుకునమ్మ, గుంటి నాగమ్మ, కొరివి మంగమ్మ, బద్రమ్మ, పగిడి జానమ్మ, చిత్తలూరు రేణుక, ఈసారపు లక్ష్మమ్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం... రమణీయం...శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి కళ్యాణం

**మోతె, మార్చి 8, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఉర్లుగొండ గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి కళ్యాణ మహోత్సవంను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. తొలుత ఎదుర్కొలు, 5 గంటల సమయలో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండిత మంత్రోచ్చరణల మధ్య వేడుకలను నిర్వహించారు. లక్ష్మీ నరసింహాస్వామి కళ్యాణం విశిష్టత, ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ లక్ష్మీ నరసింహారెడ్డి, సర్పంచులు యుగందర్రెడ్డి, గుడిపూడి




వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ పోటు ఉషా, వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ గోపాల్రెడ్డి, గుడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సాధికారిత సాధించాలి: ఎమ్మెల్యే కిషోర్కుమార్

**తుంగతుర్తి, మార్చి 8, ప్రభాతవార్త:**

మహిళలు ఆర్థిక, రాజకీయ సామాజిక పరంగా సాధికారిత సాధించాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం, అన్నింటా సగంగా ఉన్నప్పుడే మహిళలు సాధికారత సాధించినట్లు అవుతుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. వారు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్టంలో రూ.750 పైగా కోట్లు వడ్డీ లేని రుణాలని విడదుల చేసిందన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలకు రూ.7 కోట్ల 28 లక్షల 30 వేల వడ్డీ లేని రుణాలను అందించిందన్నారు.




శ్రీనిది ద్వారా రూ.25 కోట్ల మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. స్త్రీల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి వారికి వారంలో ఒకరోజు అన్ని రకాల పరీక్షలు చేయనున్నట్లు




తెలిపారు. ఈ మేరకు శాఖలో పనిచేస్తున్న మహిళలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ దీపిక యుగేందర్రావు, జిల్లా అదనపు కలెక్టర్ మోహన్రావు, తిరుమలగిరి మున్సిపాలిటి చైర్పర్సన్ పోతరాజు, రజిని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మనేని స్రవంతి, నాగారం అర్వపల్లి, తుంగతుర్తి, నూతనకల్ మండలాల ఎంపీపీలు కూరం నాగమణి, గుండగాని కవితరాములుగౌడ్, మన్నెం రేణుక లక్ష్మీ నర్సయ్య, సీడీపీఓ శ్రీజ, హార్టికల్చర్ అధికారి స్రవంతి టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ ఉమ్మడి జిల్లా గుడిపాటి సైదులు, రజాక్, నూతనకల్ అర్వపల్లి, జడ్పిటీసీలు కందాల దామోదర్రెడ్డి, డావుల వీరప్రసాద్యాదవ్, తుంగతుర్తి వైస్ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, తాశిల్దార్ రాంప్రసాద్, జమీరుద్దీన్, హరిచంద్రప్రసాద్, ఎంపీడీఓ భీమ్సింగ్తో పాటు వివిధ మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**అర్వపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:**

మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని జాజిరెడ్డిగూడెం మండల ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యాయాదవ్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమం కోసం కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్, కేసీఆర్ కిట్, అమ్మఒడి లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అనంతరం ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్



ఉగ్గం ఉపేంద్ర, లింగరాజు, పంచాయితీ సెక్రటరీ రవీందర్రెడ్డి, వీబీకే సుజాత, కోఆప్షన్ గొల్ల స్వరూప, పంది స్వరాజ్యం, కస్సరాజు, మల్లమ్మ, మధ్యల వెంకటమ్మ, శైలజ, మన్నె స్వప్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : ఎస్సై ముత్తయ్య

**నాగారం 08 ప్రభాతవార్త**



సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని నాగారం ఎస్సై ముత్తయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రైస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యునైటెడ్ వే ఆఫ్ హైద్రాబాద్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకోని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మహిళలను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి అభివృద్ధి చెందాలని అన్నారు. స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొగుల్ల అమరేందర్, బుడిగ శ్రీను, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే కేసీఆర్ ప్రధాన లక్ష్యం

**నూతనకల్, మార్చి 8, ప్రభాతవార్త:**



మహిళల ఆరోగ్యం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకమైన దృష్టి సారించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళా అనే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ అభివృద్ధి పనులు అమలు చేస్తుందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య మహిళని కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జ దీపిక యుగందర్రావు, రైతుబంధు జిల్లా అద్యక్షులు ఎస్ఏ రజాక్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జడ్పిటీసీ కందాల దామోదర్రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, అదనపు జాయింట్ కలెక్టర్ మోహన్రావు, ఎమ్మార్వో జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిరా, వైద్యాదికారి కీసర ఆశ్రీదరెడ్డి, తారమ్మ, చిన్ని మాణిక్యమ్మ, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు మున్నా మల్లయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్పర్సన్ని సన్మానించిన జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్



**అర్వపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సూర్యాపేట జడ్పీచైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్రావుని బుధవారం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మహిళ లేనిది సృష్టే లేదు: ఎంపీపీ నెమ్మాది బిక్షం

**పెన్‌పహాడ్, మార్చి 8, ప్రభాతవార్త:**

మహిళ లేనిది సృష్టే లేదని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు సక్రమంగా ఉంటుందని ఆలోచన చేసి ఆరోగ్య మహిళ స్కీంను సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టారాన్నరు.





ఈ పథకాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి వెంకటరమణ, వైద్యాదికారి స్రవంతి, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, పీఏసీఎస్ డైరెక్టర్ గుడిపూరి రవి, ఎంపీటీసీలు ఉరుకొండ జానకమ్మ రాదాకృష్ణ, జూలకంటి వెంకటరెడ్డి, వాంకుడోతు జ్యోతి, సర్పంచులు నెమ్మాది నగేష్, సునావత్ బొడమ్మ, నరహరి, నాయకులు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం రోజు మహిళ జెడ్‌పీటీసీకి అవమానం

**పెన్‌పహాడ్, మార్చి 8, ప్రభాతవార్త:**

మహిళలను గౌరవించే అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున పెన్‌పహాడ్ మండల మహిళా జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్యకు అవమానం ఎదురైంది బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య మాట్లాడుతూ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి మహిళా దినోత్సవాన్ని ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా డాక్టర్ తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి తాను సకాలానికి హాజరు కాగా తనకు ఉత్తమ జడ్పీటీసీ అవార్డు వచ్చిందని అవార్డు తీసుకోవడానికి సూర్యాపేటలో మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి హాజరు కావాలని ఇక్కడ నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని వెళ్తానని డాక్టర్‌కు తెలియజేయగా ఎంపీపీ కార్యక్రమాన్ని కొంతసేపు ఆపాలని చెప్పారని అప్పటివరకు ఆగాలని లేకుంటే ఎల్లండని తనను అవమానించడం జరిగిందని ఆవేధన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన అధికారులు తహశీల్దార్, ఎంపీడీఓ ఎవరు పట్టించుకోలేదని ఆరోపించారు. అంతే కాకుండా గ్రామంలో ఎక్కడ కార్యక్రమాలు జరిగిన అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని తాను హాజరైన కార్యక్రమం ఎంపీపీ కావాలని ఆలస్యం చెయ్యడం జరుగుతుందని తాను హాజరు కానీ చోట కార్యక్రమాన్ని త్వరగా ముగించి కార్యక్రమం పూర్తి చేసి కావాలని తనను అవమానిస్తున్నారని ఆరోపించారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నట్లు తెలిపారు.



# మహిళల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

**నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త**

మహిళల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బొబ్బలి వనజా అనంతరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం చేయడానికే వారికి వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని ఆయన అన్నారు.మండలంలోని వివిధ సంఘాలకు రూ.2.75 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, ఉంద్ర



భాగ్యమ్మ లింగారెడ్డి,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు,ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ శుభాకాంక్షలు తెలిపిన నేతలు


**నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.సమాజానికి దిక్సూచి లాంటి మహిళా మణుల గౌరవాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశంలో ఆయన కూడా పాల్గొని మహిళలను సన్మానించి ఎమ్మెల్యే చొరవతో భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరుకుంటూ వారికి ప్రభుత్వం ఎన్నో పథకాలనున అమలు చేస్తుందని మహిళలు వీటిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.భోజనాలను వడ్డీస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# పున్న కైలాష్‌ను అరెస్ట్ చేయాలి

**నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త**



భువనగిరి పార్లమెంటు సభ్యులు సిపిసిసి నాయకులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై పరుష పదజాలంతో దూషిస్తూ వ్యాఖ్యలే చేసి కాంగ్రెస్ పార్టీ , కోమటిరెడ్డి అభిమానుల మనోభావాలు దెబ్బతినే విధంగా మంగళవారం మీడియా సాక్షిగా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వెంటనే అతనిని అరెస్టు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోమటిరెడ్డిని విమర్శించే స్థాయి వారికి లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని, ఇటువంటివి పునరావతమైతే కోమటిరెడ్డి అభిమానుల ఆగ్రహానికి గురికావలిసి వస్తుందని హెచ్చరించారు.ఫిర్యాదు అందజేసిన వారిలో ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కోమటిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో బిషప్ తల్లి పుట్టినరోజు వేడుకలు

**నాగారం 08 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఫణిగిరి మదర్ థెరిస్సా అనాధ ఆశ్రమంలో బుధవారం పరిమళ రూబెన్ బిషప్ తల్లి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా గ్రూపు చైర్మెన్ రెవరెండ్ పురుషోత్తం మాట్లాడుతూ తల్లికి దీర్ఘాయుసు ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నారని అన్నారు. అనంతరం ఆశ్రమంలోని అనాధలకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రత్నాకర్, సంఘ సభ్యులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# టోపల్టీ కొట్టి ముగ్గురికి గాయాలు

**పెన్‌పహాడ్, మార్చి 8, ప్రభాతవార్త:**

ఎదురుగా వస్తున్న గేదెను తప్పించపోయి ఆటో పల్టీ కొట్టి ముగ్గురికి గాయలైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ మూలమలుపు వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట వైపు వెల్తున్న ఆటోలో ఆరోగ్య సిబ్బంది చెట్లముకుందాపురం, అనాజీపురం, లింగాల గ్రామాలకు చెందిన రెండవ ఏఎన్ఏంలు సునీతా, ధనమ్మ, సుజాతలకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# వర్గీకరణను చేయని బిజెపి పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేద్దాం



**పెద్దవూర, మార్చి 8 ప్రభాతవార్త:**

మహాజన నేత మందకృష్ణ మాదిగన్న గారి పిలుపు మేరకు మాదిగల సంగ్రామ పాదయాత్ర 9వ రోజు బుధవారం పెద్దవూర కేంద్రం నుండి మొదలుకుని మండలంలోని సంగారం పోతునూరు గ్రామాలలోని మాదిగ పల్లెల్లో సభలను ఏర్పాటు చేసుకుని వర్గీకరణ చేస్తారని మాట ఇచ్చి తప్పినందుకు బిజెపి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవడానికి ఏప్రిల్ 3న బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడి కార్యక్రమాలు 4న రాష్ట్ర రాజధాని ముట్టడి కార్యక్రమాలు జయప్రదం చేయుటకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర రథసారదులు ఏపూరి రాజు మాదిగ, బొజ్జ

సైదులు మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సమన్వయకర్త జానకిరామయ్యచౌదరి, జిల్లా ఇన్‌చార్జీ ఆడెపు నాగార్జునమాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జీ మడుపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకులు ఏర్పుల వెంకటయ్య మాదిగ, బొజ్జ చిన్నమాదిగ, కుడుముల వెంకటయ్య, ఏపూరి సత్యరాజ్, తడకమళ్ల వీరబాబు, ఏర్పుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# చలో కరీంనగర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పెద్దవూర, మార్చి 8 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యనమల రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మార్చి 9 తేదీ చలో కరీంనగర్ కార్యక్రమం చేపట్టామని నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు తెలిపారు. పెద్దవూరలో బుధవారం మాట్లాడుతూ నియోజకవర్గ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేసిన ఉపాధ్యాయురాలు

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకోని బుధవారం తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మున్సిపాల్టీ పారిశుద్ధ్య మహిళ కార్మికులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న దేశోజు రాజేశ్వరి తన సొంత ఖర్చులతో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై వారిని సన్మానించి అనంతరం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అందుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మహిళ దినోత్సవం సందర్భంగా మహిళ కార్మికులకు చీరలతో సత్కరానికి సహకరించిన ఉపాధ్యాయురాలు రాజేశ్వరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎపిసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, ఎంఇఒ ఐ.శాంతయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు జిలకర శ్రీనివాస్, ఎల్లయ్య, ఉపేంద్ర, జానయ్య, దుర్గప్రసాద్, పుల్లయ్య, లక్ష్మినర్సు, వీరన్న, సత్తిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి కన్నీటి నివాళులు

*పెన్‌పహాడ్, మార్చి 8, ప్రభాతవార్త:*



అనారోగ్యంతో అకాలంగా స్వర్గస్తులైన తెలంగాణ రాష్ట్ర సాదన ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ నేత పెన్‌పహాడ్ సింగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఖమ్మం పాటి లింగయ్యకు సూర్యాపేట శాసనసభ్యులు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కన్నీటి నివాళులు అర్పించారు. సూర్యాపేటలో నేడు పలు కార్యక్రమాలకు హాజరైన మంత్రి సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకున్నారు. లింగయ్య మరణ వార్త విన్న వెంటనే హుటా హుటిన సింగిరెడ్డి పాలెం గ్రామానికి చేరుకున్న మంత్రి లింగయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. లింగయ్య కుటుంబ బాగోగులను అడిగి తెలుసుకున్నారు. లింగయ్యకు భార్య కూతురు, కుమారుడు ఉన్నారు. వారి బాగోలను తానే చూసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దొంగరి యుగందర్, జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఉప్పల ఆనంద్, మిరియాల వెంకటేశ్వర్లు, సర్పంచ్ షరీపుద్దీన్, తూముల ఇంద్రసేనారావు, మిరియాల వెంకటేశ్వర్లు, పేర్ల శ్రీదర్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

*మోతె, మార్చి 8, ప్రభాతవార్త:*



మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రబుత్వం పెద్దపీట వేసిందని సర్పంచుల పోరం అద్యక్షులు పోనుగోటి నరసింహారావు అన్నారు. మండల పరిధిలోని కూడలి గ్రామంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ వార్డు మెంబర్స్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ మహిళా సంక్షేమం కోసం కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్, కేసీఆర్ కిట్, అమ్మఒడి లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, వార్డు మెంబర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపికి సన్మానం

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మండలంలోని తొండ గ్రామంలోని ఎస్సీ కాలనీ పాఠశాలలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత మరియు ఇతర మహిళలను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిచారు. అనంతరం ఎంపిపి స్నేహలత పాఠశాల ఉపాధ్యాయులు అనితకుమారి, జానిబేగం, మధ్యాహ్న భోజన సిబ్బంది శోభ, సోమలక్ష్మిలకు పాఠశాల తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలి

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*




విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఉన్నతస్థాయికి ఎదగడానికి లక్ష్యాన్ని ఎంచుకోని పట్టుదలతో కృషి చేయాలని ఎంఇఒ ఐ.శాంతయ్య అన్నారు. బుధవారం మున్సిపాల్టీలోని అనంతారం మోడల్ స్కూల్లో పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. అపజయాలు ఎదురైనప్పుడు పట్టుదలతో దానిని సాధించుకోడానికి మళ్లీ కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులు పరీక్షలలో మంచి ఫలితాలు సాధించినట్లయితే పాఠశాలకు,ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన వారవుతారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బాలరాజు, ఉపాధ్యాయులు జానయ్య, సోన్‌సుందర్, లింగయ్య, సంజీవకుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ మహిళ కార్మికులకు సన్మానం

*తిరుమలగిరి 08 ప్రభాతవార్త*

దేశంలోనే మహిళ సాధికారత కోసం పనిచేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం మార్కెట్ యార్డులో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మెన్ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక స్వలాభం పొందాలని చెప్పారు. సమిష్టికి మూలం స్త్రీ అని ఆ స్త్రీని గౌరవించిన ప్రాంతం సుఖ సంతోషాలతో సుభిక్షంగా విరజిల్లుతుందన్నారు. స్వ రాష్ట్రంలో మహిళలను గౌరవించుకునేలా పాలన సాగుతుందని ఆమె చెప్పారు. మహిళల కోసం సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అహర్నిషలు కృషి చేసే కెసిఆర్‌కు తెలంగాణ ఆడబిడ్డలందరు అండగా ఉండాలని చెప్పారు. మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నియోజకవర్గ మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో పని చేస్తున్న స్వీపర్లు, కార్మికులను శాలువాలతో సన్మానించి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్, మండల మాజీ ఎంపిపి కొమ్మినేని సతీస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరల పంపిణీ

*నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉద్దీపన చైర్మన్ నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ మహిళా సిబ్బందికి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో తొండల్‌వాయి సర్పంచ్ బింగి కొండయ్య, చింత శివ శంకర్, చింత సునీల్, మాదాసు విజయ్, ఇడుకుళ్ళ భిక్షమయ్య, మాదాసు నరసింహ, మట్టిపల్లి శ్రీను, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

*నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త*



మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన కిసరి యాదిరెడ్డి అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు పొంది ఆర్థిఖ ఇబ్బందుల కారణంగా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా నకిరేకల్ శాసన సభ్యుల చొరవతో లక్ష రూపాయలు మంజూరయ్యాయి.బుధవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో లబ్దిదారునికి చెక్కు అందజేశారు.

## నర్సమ్మకు పలువురి నివాళులు

*నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త*



మండలంలోని చెర్వుగట్టు గ్రామానికి చెందిన గ్రామపంచాయితీ కోఆప్షన్ సభ్యులు ఖమ్మంపాటి వెంకటయ్య తల్లి నర్సమ్మ అనారోగ్యంతో ఇటీవలి మృతి చెందగా ఆమె దశదినకర్మకు పలువురు నాయకులు హాజరయి చిత్రపటాఇకి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, కన్నెబోయిన సైదులు, పుల్లెంల మహేశ్, జోన్నలగడ్డ రాజశేఖర్, వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు కోక శోభ-సంజీవ, దాసోజు కోటి, హరిశంకర్ తదితరులు ఉన్నారు.

## మోడల్ జిపి సర్పంచ్‌కు ఘన సన్మానం

*నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త*




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిఆర్‌డిఏ స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్ వారి ఆధ్వర్యంలో ఎస్‌బిఎమ్ మోడల్ జిపిఎస్‌గా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామాన్ని తీర్చిదిద్దినందుకు గాను ఆ గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్‌ను అభినందిస్తూ బుధవారం నల్లగొండ డిఆర్‌డిఏ కార్యాలయంలో ఆమెను మొమెంటో మరయు శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో డిఆర్‌డిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఎస్బీఎం కోఆర్డినేటర్లు శంకర్ బాబు, మోయినొద్దీన్,ప్రభాకర్ రెడ్డి,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండుగగా ప్రతిష్ఠాపన ఉత్సవాలు



నార్కట్‌పల్లి, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలోని హాసిని ఎస్టేట్స్ వారి వాసవి శాండల్ కౌంటీలో నిర్వహిస్తున్న శ్రీ గోగులమ్మ విగ్ర ప్రతిష్ఠా మరియు ధ్వజస్థంబ ప్రతిష్ఠాపన ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బుధవారం ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి పంచశయ్యాధివాసం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా గోపూజ, గవ్యాంత పూజలు, మార్జనలు, శాంతి కుంభ స్థాపన, మృత్తికా స్నపనం, ప్రాతరౌపాసన, హోమములు, కుంభ ఆవాహన, నిత్యోపాసన, ధాన్యాది వాసాంగ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద, అన్నప్రసాద వితరణలు జరిగినవి. అమ్మవారి ప్రతిష్ఠాపన మహోత్సవాలలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని హాసిని ఎస్టేట్స్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కుంచారపు నవీన రవి దంపతులు కోరారు.

# భారతీయ సంస్కృతిలో మహిళలకు విశిష్ట స్థానం



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

భారతీయ సమాజంలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి కలిగి ఉన్నట్లు నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్ సమావేశం మందిరంలో నల్లగొండ జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ మనిషి పుట్టుకతోనే మొదటగా పలికే పదం అమ్మ అని అన్నారు. అమ్మగా జన్మనిచ్చి తల్లిగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని అన్నారు. అంతేగాక ఒక తల్లిగానే గాక, ఒక సోదరిగా, ఒక భార్యగా, ఒక స్నేహితురాలుగా మహిళలు జీవితంలో ఎంతో గొప్ప పాత్రను పోషిస్తున్నారని ఆయన వివరించారు. మహిళగా తమ కుటుంబం కోసం సమాజం కోసం సమయాన్ని కేటాయిస్తూ పురుషులతో సమానంగా ఆర్థిక రాజకీయ, ఉద్యోగ, ఉపాధి రంగాలలో రాణిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. అలాగే ప్రభుత్వం కూడా మహిళలకు అండగా ఉంటూ ఆర్థికంగా బలోపేతం కావడానికి వడ్డీలేని రుణాలు, పేదింటి ఆడపిల్లల పెళ్ళి ఖర్చులకు కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. కాన్పు తర్వాత పిల్లల సంరక్షణ కోసం కేసిఆర్ కిట్లను పంపిణి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తూ స్థానిక సంస్థల్లో 50శాతం రిజర్వేషన్స్ సౌకర్యాన్ని ప్రభుత్వము కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూ మాట్లాడుతూ మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా శిశువులు, తల్లులు, వృద్ధులకు మానవతా దృక్పథంతో మంచి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారి సుభద్ర మాట్లాడుతూ ఈ సంవత్సరం సాంకేతిక ఆవిష్కరణ లింగ సమానత్వం అనే థీమ్‌తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై కోలాటం, పాటలు, నృత్య ప్రదర్శనతో సందర్శకులను అలరించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన మహిళలను శాలువా, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అంతేగాక ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కొండల్‌రావు, హాలియా మున్సిపల్ చైర్మన్ పార్వతమ్మ, ఎంపిపి శ్రీదేవి, జడ్పిటిసి ప్రవీణ్, మాలే శరణ్యరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియేట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

జిల్లాలో మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియేట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధనపు కలెక్టర్ (రెవిన్యూ)భాస్కర్‌రావు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధనపు కలెక్టర్ ఛాంబర్‌లో ఇంటర్మీడియేట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 14915 మంది, రెండవ సంవత్సరం 15761 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించన్నుట్లు తెలిపారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పరీక్షల నిర్వహణ విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందుకోసం ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా పత్రాలు ఓపెన్ చేయడం, సీల్ వేయడం వంటి ప్రక్రియ వీడియో, సిసి కెమెరాల సర్వ లైన్స్‌లో చేపట్టాలని పరీక్ష అనంతరం పరీక్ష కేంద్రాల నుండి పత్రాలను డి.ఆర్.డి.సి. సెంటర్‌కు తరలింపు ప్రక్రియను పోస్టల్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని పురపాలక సంఘాలు, పంచాయితీ సెక్రటరీల ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలలో పరీక్షకు ముందు, పరీక్ష ముగిసిన తరువాత పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియేట్ అధికారి దస్రు నాయక్, జిల్లా పరీక్షల కమిటి సభ్యులు ఇస్మాయిల్, భాను నాయక్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## పేద దళిత మహిళా కళాకారులకు సహాయం



నకిరేకల్, మార్చి8, ప్రభాతవార్త:

నకిరేకల్ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పేద దళిత మహిళా కళాకారులకు 30 మందికి దాదాపు ముప్పై వేల రూపాయలు విలువగల డప్పులను అందించి వారిని ప్రోత్సహించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్, కందగట్ల వాసు, యండి యూసుఫ్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నల్లగొండ సాయి, నల్లగొండ మహేష్, చెరుపల్లి సైదులు, వంటెపాక సతీష్, పశుపతి, గాదె రాంచంద్రయ్య, పందిరి సతీష్, వంటెపాక జానీ, తిరుమలమ్మ, వెంకటమ్మ మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :



కలెక్టరేట్‌లో ఉదయాదిత్య భవన్‌లో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. అనంతరం జిల్లా మహిళా అధికారులతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి మహిళా మణులందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యంపిపి మాట్లాడుతూ ఈ మధ్య జరిగిన ప్రీతి సంఘటన తనను చాలకలచివేసిందని, ప్రతి పురుషుడు కూడా సాటి మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించేటప్పుడు తన తల్లి కూడా సాటి ఆడదేకదా అని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. మహిళా లేనిదే ఈ సృష్టిలేదని ఇంకా మారుమూల ప్రాంతాల్లో మహిళలు వివక్షతకు గురి అవుతున్నారు. పుట్టేబిడ్డ ఆడబిడ్డ అని తెలిస్తే ఆ బిడ్డను కడుపులోనే చంపేస్తున్నారు. ఇలాంటి చర్యలను ఎవ్వరు ఉపేక్షించవద్దని, కనీసం మన మహిళలం ఒకరికొకరు చేదోడు వాదోడుగా వుంటు వివక్షతకు గురవుతున్న మహిళలకు అండగా నిలవాలని ఎంపిపి సూచించారు.

## యాసంగి 2021 22 సి.యం.ఆర్ ఈనెల 25లోగా పూర్తి చేయాలి:

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:



యాసంగి 2021 22 సీజన్ కస్టమ్ మిల్లింగ్ రైస్ (సియంఆర్) ఈనెల 25లోగా పూర్తి చేయాలని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ, ఎఫ్‌సిఐ రైస్‌మిల్లర్లతో యాసంగి సీజన్ 2021 22 పెండింగ్ సి.యం.ఆర్ డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి 2021 22 సీజన్‌కు సంబంధించిన 3,27,653 మెట్రిక్ టన్నులకు గాను 2,86,101 మెట్రిక్ టన్నులు సి.యం.ఆర్ డెలివరీ చేయగా ఇంకా 41552 మెట్రిక్ టన్నుల పెండింగ్ వున్నట్లు ఈనెల 25లోగా పెండింగ్ సి.యం.ఆర్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల డి.యం. నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరు పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ

మోత్కూరు, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్‌చంద్ర బుధవారం మోత్కూరు పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను మరియు పోలీసులు నిర్వహిస్తున్న పెట్రోలింగ్‌ను ఎస్సై జానకీరాంరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతలను కాపాడడం కోసం పోలీసులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించబోనని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట రామన్నపేట సీఐ మోతిలాల్, మోత్కూరు ఎస్సై జానకీరాంరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పురోగమనంతోనే దేశాభివృద్ధి సంపూర్ణం

నకిరేకల్, మార్చి8, (ప్రభాతవార్త):

అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మరియు మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు, ఆశవర్కర్లకు, ఆయమలకు, గ్రామపంచాయితీ సిబ్బందిలకు, ప్రైవేట్ పాఠశాల టీచర్లకు, మున్సిపల్ కార్మికులకు, మహిళా సంఘం నాయకురాలకు సుమారుగా రూ. 5వేలు పై చిలుగా చీరలు స్థానిక నేతలచే పంపిణీ చేశారు. నకిరేకల్ పట్టణంలో గీతామందిరంలో ఏర్పాటు చేసిన వేడుకకు మాజి ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో పురోగమించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణం





అవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభ్యున్నతికి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతుందని అన్నారు. ఆడపిల్లలు తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుంచి జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, మహిళా సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మోత్కూరు మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే గాధరి కిషోర్

మోత్కూరు, (ప్రభాతవార్త) :

తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరు మున్సిపాలిటీలో స్థానిక శాసనసభ్యులు గాధరి కిషోర్‌కుమార్ గురువారం పర్యటించనున్నారు. వివరాలలోకి వెళ్ళగా ఉదయం 9.30 గంటలకు మోత్కూరులోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి హాజరవుతారు. 10 గంటలకు ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో పాల్గొంటారు. 10.30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 11 గంటలకు మోత్కూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొననున్నారు. 12 గంటలకు మార్కెట్ యార్డులో జరగనునన అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో పాల్గొని, 12.30 మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాలులో కంచనపల్లి గ్రామానికి చెందిన షేక్ అజ్జిబాబు కుమార్తె వివాహ వేడుకకు హాజరవ్వనున్నారు. ఆ పార్టీన మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



# తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ఆరోగ్య మహిళ పథకం

## బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కంచర్ల శ్రీవాణి

గుర్రంపోడ్, మార్చి8, (ప్రభాతవార్త):

గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఎంపిపి ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీవాని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళ భద్రత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని అభివృద్ధి చెందాలని, మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ అనేక పథకం ప్రవేశపెట్టిందని అన్ని రకాల స్క్రీనింగ్‌టెస్టులు చేస్తుందని ఈ అవకాశాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని మహిళలకు శాలువాతో సత్కరించి



మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పిఏపిఎస్ చైర్మన్ ఆవుల వెంకన్న, మండల ఉపాధ్యక్షులు వెలుగు రవి, మండల మహిళా నాయకురాలు సుజాత, సంయుక్త కార్యదర్శి పోలే చక్రవర్తి, యువజన అధ్యక్షులు కుప్ప పద్మారాజ్, సర్పంచులు మండల దీప, వడిత్య నాగరాజు నాయక్, చంద్రమౌళి, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, గుర్రంపోడ్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి లింగయ్య, అశోక్, బొంగరాల దశరథ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సన్మానం

మోత్కూరు, (ప్రభాతవార్త) :



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మోత్కూరు పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం మహిళా కౌన్సిలర్‌లు కార్యాలయ సిబ్బందికి, మెప్మా సిబ్బందికి, మహిళా సంఘాల అధ్యక్షులకు మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి చేతులమీదుగా సన్మానించారు. అనంతరం మహిళలు అందరూ కలిసి మున్సిపల్ చైర్ పర్సన్‌కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సీ. శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కో.ఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహా, అన్ని వార్డుల కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బొప్పారం గ్రామంలో రైతుల వరి పొలాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి

కేతేపల్లి, మార్చి8, (ప్రభాతవార్త):

మండల వ్యవసాయ అధికారి, కేతేపల్లి బొప్పారం గ్రామంలోని రైతుల వరి పొలాలను సందర్శించడం జరిగింది. కొన్ని వరిపొలాలలో వరి ఈగ ఉధృతి గమనించటం జరిగింది. నివారణకు స్పై రొమేసెఫిన్ 1యంఎల్/ఎల్‌ఐటి లేదా ఫిప్రోనిల్ 5ఎస్‌సి 2.5యంఎల్ ఒక లీటర్ కలిపి పిచికారి చేయాలి. కొన్ని వరిపొలాలు అగ్గి తెగులు గమనించటం జరిగింది. కండే ఆకారంలో మచ్చలు ఆకుల మీద గమనించినట్లయితే అది అగ్గి తెగులుగా గమనించి ట్రై సైక్లోజోల్ 0.6 గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున స్ప్రే చేయాలి. కొన్ని వరి పొలాలో కాండం కుళ్ళు తెగులు గమనించటం జరిగింది. నివారణకు వాలిడామైసిన్ 2యంఎల్ ఎల్‌ఐటి పిచికారి చేయాలి. అలాగే పాముపొడ తెగులుకు హెక్సకనోజోలు 2యంఎల్ ఎల్‌ఐటి లేదా ప్రొపికోనాజోలు 1యంఎల్/ఎల్‌ఐటి పిచికారి చేయాలి. ఈ విధంగా రైతు సోదరులంతా తమ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి



వరి పొలంలో తగు నివారణ చర్యలను చేపట్టాలి. కార్యక్రమంలో రైతులు గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఆవుదొడ్డి లింగయ్య, రైతులు నర్సయ్య, ఇస్తారి సైదులు, జానమ్మ, లింగయ్య, ఏఈఓ వీరేష్ మరియు యంపిఓ పురుషోత్తం పాల్గొన్నారు.

# ఈ నెల 12న విశ్వభారతి 16 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం

మోత్కూరు (ప్రభాతవార్త):



ఈనెల 12న విశ్వభారతి ఉన్నత పాఠశాల మోత్కూరులో చదువుకున్న 16 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం స్థానిక సుమంగళీ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు విశ్వభారతి గెట్ టూ గెదర్ కార్యక్రమ కన్వీనర్లు కోమటి మత్స్యగిరి, పురుగుల శ్రీను, సొల్లేటి నరేష్, బొల్లెపల్లి శ్రావణ్, ఎండి. అక్బర్, నల్ల ప్రభు, సొల్లేటి సోమేష్, అవిశెట్టి నాగరాజు, గోడివాల రవి, కొలిపాక గోపి, కోటమర్తి రమేష్ తెలిపారు. గతంలో ఎక్కడా జరగని విధంగా విశ్వభారతి పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న 16 బ్యాచ్‌ల విద్యార్థులందరిని ఒకే వేదిక మీదకు తీసుకురాబోతున్నామని తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం స్థానిక గ్రంధాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 16 బ్యాచ్‌లకు సంబంధించిన విశ్వభారతి విద్యార్థులు కట్ట ఇందిరాజ్యోతి, చెరుకు మాధవి, పట్టూరి సువర్ణ, నోముల రమేష్, వెంపల్ల నర్సిరెడ్డి, ఎడ్ల శ్రీకాంత్, బొద్దబోయిన ప్రవీణ్, మన్నే కరుణాకర్, కొల శివ, బైరగాని కార్తీక్, నిలిగొండ సతీష్, మల్లెబోయిన సందీప్, నిమ్మల నర్సింహా, పురుగుల నాగరాజు, పురుగుల భాస్కర్, తొట్ల నవీన్, కలీమ్ పాషా, జినుకల మత్స్యగిరి, దొంతోజు శంకర్, పిట్టల సంపత్, గోలుసుల పరమేష్, ఎడ్ల చంద్రశేఖర్, పురుగుల నాగరాజు, పురుగుల సోమన్న పాల్గొన్నారు.

# మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

మోత్కూరు, (ప్రభాతవార్త) :

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నల్లా అరుణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా కే.ఆర్.భవన్ ముందు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. దేశ అభివృద్ధికి మహిళల సాకారంతో ఎంతగానో కృషి చేస్తున్నారని దేశంలోని అన్ని పార్టీలు ఎన్నికల ముందు వాగ్దానం చేసి మహిళల కోసం ఏ ఒక్కరూ కూడా పరిష్కరించలేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్న మహిళల జీవితాల బతుకులు మారవచ్చా లేక .. నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్ ధరలు పెంచుతూ మహిళా లోకాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళా దినోత్సవం సందర్భంగా నైనా ప్రభుత్వాలు మేల్కొని మహిళలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కార్యదర్శి తొంటెం మాధవి, మహిళా సమాఖ్య కౌన్సిల్ సభ్యులు బోడ



ఉపేంద్ర, బోడ లక్ష్మి, చిప్పలపెల్లి ప్రతిభ, చిప్పలపెల్లి లక్ష్మీ, నల్ల పుష్ప, చావల ఐలమ్మ, అన్నెపు ఉమ, పెండెం మమత, ఎం.డీ.రజియ, గొలుసుల పిచ్చమ్మ, జంగా జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## -ఎంపీపీ రచ్చ కల్పన

మోత్కూర్ ప్రభాతవార్త:

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారత సార్థకమవుతుందని మోత్కూరు మండల పరిషత్ అధ్యక్షురాలు కల్పన లక్ష్మీ నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాటీ మట్ల ఉన్నత పాఠశాలలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. విద్యా, వైద్యం, వ్యాపారం, రాజకీయం తదితర రంగాల్లో మహిళలు పురుషులకు దీటుగా రాణించాలని కోరారు. చట్టసభలో ముప్పై మూడు శాతం ఉన్న రిజర్వేషన్లను వినియోగించుకుని రాజకీయ రంగంలో రాణించాలని అప్పుడే మహిళా సమస్యలను చర్చించేందుకు అవకాశం ఉంటుందని మహిళల పట్ల వివక్ష తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తదుపరి గ్రామ మాజీ మహిళా సర్పంచులు రేగటి మల్లమ్మ, వార్డు మెంబర్లు రాచకొండ ఉమా, రచ్చ స్వరాజ్యం, బండ పద్మజ, విద్యార్థుల తల్లులను, పాఠశాల పూర్వ విద్యార్థులు ఎగమాటి మానస, షాఫ్టేరన ఇంజనీర్ షేక్ జాను, పాఠశాల



మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నె అగ్గి రాములు, లింగమల్లు, కృష్ణ, ఉప్పలయ్య, నరేష్, మహిళా ఉపాధ్యాయులు స్వప్న, రామానుజమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

గుండాల ప్రభాతవార్త:



మహిళా సంక్షేమానికి బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నారని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మహిళాల కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక, కేసీఆర్ కిట్, అమ్మఒడి లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, జిల్లా సభ్యులు ఎండి.ఖలీల్, తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోధ, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి, సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి ప్రకాష్, పందుల రేఖ, దార సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ హైమావతి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ వేణు, మాధవి, ఆరోగ్య మిత్ర శ్రీనివాస్, సిబ్బంది వసంత తదితరులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సుకు మహిళలే మూలం.

అడ్డగూడూరు ప్రభాతవార్త:

సమాజ నిర్మాణానికి మహిళలే మూలమని ఆడవాళ్లు అన్నీ రంగాల్లో రాణించాలని మండలంలోని చౌళ్లరామారంలో నిర్వహించిన మహిళ చైతన్య కార్యక్రమంలో పిలుపునిచ్చారు. సమాజంలో సగ భాగమున్న మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, ఉన్నత స్థాయిలో గౌరవించడినప్పుడే దేశం అభివృద్ధి సాధించినట్లు చెప్పవచ్చుని సామాజిక మార్పు జరిగినప్పుడే మహిళ భాగస్వామ్యం ఉన్నప్పుడే అది సాధ్యమౌతుందని కమ్మంపాటి కుమార్ గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని చౌళ్లరామారం గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించి, అనంతరం గ్రామంలో ఆయా రంగాల్లో రాణిస్తున్న మహిళలను గుర్తించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. మహిళ అన్ని విధాలా మగవాడికి తోడు నిలుస్తుందని తల్లిగా, చెల్లిగా, ఇల్లాలిగా, ప్రియురాలిగా ఈ సృష్టికి మూలాధారంగా స్త్రీ ఉందని, స్త్రీలను గౌరవించడం సాంప్రదాయద్ధంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. జీవితంలో మహిళ పాత్ర వర్ణనాతీతంగా



చేర్చుకోవచ్చు, ఈ కార్యక్రమంలో తోట సుజాత, నిరీక్షణ, కవిత, స్వప్న, వార్డు సభ్యులు మౌనిక, సోమనరసమ్మ, నరేందర్ గౌడ్, నర్సింహ, సుధీర్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రవీందర్ గౌడ్‌ను కోల్పోవడం పార్టీకి తీరనిలోటు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ మండల యువ మోర్చా అధ్యక్షుడు తుర్కపురం గ్రామ నివాసి పొన్నగాని రవీందర్ గౌడ్ ఆకస్మాత్తుగా తాడిచెట్టుపై నుండి కింద పడి చనిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు పీవీ.శ్యాంసుందర్ రావు వారి నివాసానికి విచ్చేసీ రవీందర్ మృతదేహంపై భారతీయ జనతా పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీరితోపాటు రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, సుదాగని హరిశంకర్ గౌడ్, ఆలేరు అసెంబ్లీ ఇంచార్జి చిరిగే శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల నరేందర్, మండల ప్రధాన కార్యదర్శులు నాతి బిక్షపతి, కళ్లెం రవీందర్, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, బొట్ట కృష్ణయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, బండారి సత్యనారాయణ్ణ, బండి ఉప్పలయ్యా, నరామ్ముల లింగయ్య, దయ్యాల కుమార్, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, శేకర్‌రెడ్డి, లింగయ్య, శ్రీహరి, సహదేవు, సంతోష్, నరేష్, వినయ్, మనికాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అందరూ ఒకరికొకరు వెన్నుదన్నుగా నిలవాలి

## -గ్రామ సర్పంచ్ నగేష్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మహిళా దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న మహిళా సంఘ బంధం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి, ఆదర్శ మహిళా ఉద్యోగులను, సంఘం లీడర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మాట్లాడుతూ.. మహిళలు ఒకరికొకరు సహకరించుకుంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావానలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్యభాస్కర్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్, ఎపీఎం పక్కీరయ్యా, సాయి సేవా సమితి అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్, నీడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, క్లస్టర్ కో ఆర్డినేటర్‌లు వెంకన్న, భాస్కర్, మహిళా సంఘం బందం అధ్యక్షురాలు సగ్గు సుగుణ, కోల శిరీష, తవిటి అనిత, కోరే పావని, విబికెలు స్వప్న, శిరీష, శ్యామల, సంఘం లీడర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులకు సన్మానం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ప్రజాప్రతినిధులకు, మహిళా నాయకులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు చందర్‌గౌడ్ మాట్లాడుతూ .. మహిళలు సృష్టికి మూలం అని, రాజకీయాల్లో కూడా మహిళలు చైతన్యం అయ్యి ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంబోజు భాగ్యశ్రీప్రకాష్, పట్టణ ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటీ డైరెక్టర్ బీసు ధనలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, సర్పంచ్‌లు గణగాని మాధవి, మల్లేష్‌గౌడ్, పంజాల సుమతి శ్రీనివాస్‌గౌడ్, కల్వల రాములమ్మ అంజయ్య, మహిళా ఉపాధ్యక్షురాలు నాయిని శశికళ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పుట్ట నిర్మల నర్సిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తవిటి లక్ష్మి, పట్టణ మహిళ అధ్యక్షురాలు తవిటి పద్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేడి రామనర్సయ్య, కోరే భిక్షపతి, రాంబోజు భానుప్రకాష్, గడ్డం దశరథ, గౌడ్, గణగాని మల్లేష్‌గౌడ్, పుట్ట నర్సిరెడ్డి, ప్రతికంఠం శంతన్‌రాజ్, కోరే వెంకన్న, గోట్టేటి శ్రీను, తవిటి వెంకటేశ్వర్లు, పంజాల శ్రీనివాస్, దుంప పరుశురాములు, యాస మహేందర్‌రెడ్డి, కదిరే నవీన్,వెంకటరెడ్డి, నగేష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా ముగ్గురికి గాయాలు



మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండలం అనాజిపురం గ్రామశివారులో మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కాషవాడ కాలనీకి చెందిన వారు చౌటుప్పల్ పోయి వస్తుండగా అనాజిపురం వద్ద ఆటో బోల్తా పడి ముగ్గురికి గాయాలు అయ్యాయి. కమాన్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో కుటుంబసభ్యులు హైద్రాబాద్‌కు తరలించినట్లు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:
ఆహారపు అలవాట్లలో చాలా మార్పు వచ్చిందని దానితో అనేక వ్యాధులకు గురవుతున్నారని, దీనిని గమనించిన మన మహిళలమే పోషకాలతో కూడిన చిరుధాన్యాలను పండించి ఆహారంగా తీసుకోవాలి ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని అరుణ్ తేజ్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో ఒంటరి మహిళను చిన్నచూపు చూస్తున్నారని దానిని ఎదుర్కోవడానికి మనమంత సంఘటితం కావాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో మహిళలు అత్యధిక శాతం పనులు చేసినప్పటికీ వారికి రైతుగా గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రసాయన ఎరువులు మందులతో పుడమి అందుకే నేటి పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడం తల్లి చేతుల్లో ఉంటుందని, అందుకు మహిళలు ప్రకృతి వ్యవసాయం చేయడం కోసం ముందుకు రావాలని తెలిపారు. ఈ సమావేశానికి ముందు 100 మంది మహిళలతో తుర్కపల్లి వీధులలో ర్యాలీని నిర్వహించి మహిళలను రైతులుగా




గుర్తించాలని స్థానిక తహసిల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్; ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, పిలుపు సంస్థ డైరెక్టర్ ఎం.అమరేందర్, వ్యవస్థాపకులు ఎం.జనార్ధన్, పిలుపు సిబ్బంది కృష్ణ, మంగమ్మ, కరుణాకర్, వ్యవసాయ క్షేత్రము రవీందర్, రైతు నేస్తం డైరెక్టర్ మాజీ సర్పంచ్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, స్వప్న, మాకేస బుక్కివరులతోపాటు 100 మంది మహిళలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా టీచర్లకు సన్మానం

తుర్కపల్లి ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్‌లో బుధవారం పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయురాలు సౌజన్య, సునీత, భాగ్య, వాణి, రామలీల, లక్ష్మి, గిరిజ, లాస్య, కావ్య, అరుణ, సంధ్య, రేణుక, మమత, పావని, ఫిరోజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సామాజిక కార్యకర్తల జిల్లా పరమేష్ విరాళం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త దాత జెల్ల పరమేష్ మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ అభివృద్ధి కోసం బుధవారం విరాళం అందజేశారు. అట్టి విరాళం నగదును రూ.11,116 ఉప్పల రమేష్‌కు అందజేయగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెల్ల కరుణాకర్, భోగ కమలాకర్, చిన్నం బాలస్వామి తదితరులున్నారు. బేగంపేట గ్రామంలో సమస్యలపై స్పందిస్తూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న జెల్ల పరమేష్ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాల పట్ల శ్రీరామకృష్ణ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అభినందిస్తూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి మరియు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

నల్లగొండ అర్బన్, మార్చి8, ప్రభాతవార్త:



నల్లగొండ నియోజకవర్గంలో ఈ రోజు ఆలయ నిర్మాణానికి మరియు వివిధ కారణాల రీత్యా చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం ఇస్తూ అండగా ఉంటున్నా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్. మాడ్గులపల్లి మండలంలో దావారంలో శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 1,00116లు విరాళం, నల్లగొండ మున్సిపాలిటి 15 వార్డుకి చెందిన కంబాలపల్లి లింగమ్మ గారి కుటుంబానికి రూ. 10వేలు, నల్లగొండ మున్సిపాలిటీ 2వార్డు పానగల్‌కి చెందిన ఇటికెలా మల్లమ్మ కుటుంబానికి 10వేలు, దండంపల్లికి చెందిన చిన్నపాక శ్రవణ్ కుమార్ కుటుంబానికి రూ. 10వేలు, మొత్తం 1,30,116 ఆర్థిక సహాయం అందించిన పిల్లి రామరాజు యాదవ్. ఈకార్యక్రమంలో దండంపల్లి ఎంపిటిసి గిరి చైతన్య, వేముల హరి, బీపంగి యాదయ్య, మహేష్, నర్సింహ్మా శ్రీను, శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ మండలంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు దేగల పాండు యాదవ్ నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట మండల, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, ఎమ్మె లింగస్వామి, ఎంపీటీసీ పలుసం రమేష్, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మేడారంను దర్శించుకున్న ఇనుగాల శ్రీధర్

రాజాపేట ప్రభాతవార్త:



ఆల్ ఇండియా ఐఎన్టిఈసీ సెక్రెటరీ జనరల్‌గా ఎన్నికైన శ్రీధర్ బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలోని శ్రీ చిన్న మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయూసీ నాయకులు శ్రీధర్‌కి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ అధ్యక్షుడు మోత్కూర్ ఐలయ్య, రీజనల్ సెక్రెటరీ కుసంగి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు, గంటే పోగుల రమేష్ ప్రెసిడెంట్, సుంకు సతీష్‌రెడ్డి డివిజన్ సెక్రెటరీ, రాపోలు రామచంద్రారెడ్డి, ఆలేరు సబ్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర బాలరాజ్, జిల్లా డివిజన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ఆర్థిక సహాయం

### .హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్

చందం పేట,మార్చి8,ప్రభాతవార్త:



నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామంలో పేదకుటుంబానికి చెందిన వ్యక్తి అనారోగ్యంతో ఉండగా మన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ వారు ఆర్థిక సహాయం అందజేశారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన నారాయణ అనే వ్యక్తిది పేద కుటుంబం.టైలర్ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అతనికి కాలు ,చెయ్యి విరిగి మంచానికే పరితమయ్యాడు.దీంతో కుటుంబ్బ గడవడం కష్టం కావడం, ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతుండటంతో విషయం తెలుసుకున్న మన హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ వారు బుధవారం నారాయణ ఇంటికి వెళ్లి అసోసియేషన్ తరుపున 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినిలకు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా దినోత్సవం పురస్కరించుకుని టిఆర్ఎస్ పార్టీ పెద్దలు, ప్రధానోపాధ్యాయులు మల్లెమాలతో పాటు ఉపాధ్యాయినిలందరినీ ఎం.మాధవి, బి.మంజుల, ఏ.మాదవిలత, పి.శిరోమణి, ఆర్.పద్మ, కే.వరలక్ష్మి, స్వీపర్ ఎల్లమ్మలను చేనేత శాలువతోట సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగర్తి రాజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సందుల భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకటరామిరెడ్డి, ఆర్మాలగాల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటి లక్ష్మణ్, బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు బెడిదె వీరేశం, గుర్రం నరసింహులు, రేగు సిద్ధులు, గొల్లపల్లి సాయికుమార్, కర్రే కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

*బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త*



శ్రీశ్రీశ్రీ మూల విరాట్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం వాల్ పోస్టర్లను ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గండు వసంత బసవయ్య, ధర్మకర్తల మండలి సభ్లుయు కసిరెడ్డి వెంకటరెడ్డి, బచ్చు అశోక్‌కుమార్‌గుప్తా, సోము రమేష్, డబ్బీకార్ రాజేశ్వర్, యాకరి యాదగిరి, మెరుగు శివకుమార్, గ్రామ పురోహితులు యాలమంచి రాజశేఖర్‌శర్మ, మాడుగుల శ్రీనివాస్‌శర్మ, ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనాథచార్యులు, మాజీ ధర్మకర్తలు కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, పల్లెగూడెం సర్పంచు సప్పిడి భారతమ్మ, సంజీవరెడ్డి, మాజీ సర్పంచు పల్లె యాదిరెడ్డి, మద్ది రామాంజనేయులు, చింతల లక్ష్మీనారాయణ, మడుపు రాకేష్, తమ్మలి ఇస్తారి, మంద లక్ష్మీనారాయణ, చెరుకు బాలరాజు, నోముల శ్రీనివాస్, జంగ లక్ష్మయ్య, రైతు కో-ఆర్డినేటర్ తత్తరి శివారాజు, జంగ మహేష్, తత్తరి శివాజీ, బర్ల ఐలయ్య తదితరులున్నారు.

## కేసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతల పుట్టపాక జూనియర్స్

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 8 ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి కేసిఆర్ జన్మదినం సందర్భంగా ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బోళ్ల శివశంకర్ ఆధ్వర్యంలో మండలంలోని పుట్టపాక గ్రామంలో నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌లో పుట్టపాక జూనియర్స్ టీం కైవసం చేసుకుంది. బుధవారం విజేతలకు ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బోళ్ల శివశంకర్ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కింద రూ.75 వేలు, షీల్డ్, రన్నర్ విజేతలకు రూ.40 వేలు, షీల్డులు అందజేశారు. మ్యాన్ ఆఫ్‌ది సీరిస్ కింద రూ.5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నమెంట్స్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 48 జట్లు పాల్గొనగా 25 రోజుల పాటు టోర్నమెంట్స్ నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సామల భాస్కర్, సీనియర్ పాత్రికేయులు మర్రి మహేందర్‌రెడ్డి, నరేష్ యాదవ్ తదితరులున్నారు.

## ఓపెన్ ఐస్ సొసైటిలో మహిళ సభ్యులకు రూ.10లక్షల బీమాపథకం వర్తింపు

*హుజూర్‌నగర్ మార్చి 8 ప్రభాతవార్త*

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఓపెన్ ఐస్ సొసైటిలో



స్వచ్ఛందంగా పని చేస్తున్న మహిళ సభ్యులకు పోస్టాఫీస్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన రూ.10లక్షల గ్రూప్ యాక్సిడెంట్ గార్డ్ పాలసిని కల్పించడం జరిగింది. దీని ప్రీమియం ఒక్కొక్కరికి రూ.399లు చొప్పున మొత్తం 15 మంది మహిళలకు రూ.5,985లను సొసైటి తరపున సులువ భవాని చెల్లించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ సబ్ పోస్ట్‌మాస్టర్ షేక్‌ఖాజామియా మాట్లాడు తూ రూ.399ల ప్రమాదబీమా పథకంలో యాక్సిడెంట్ డెత్ బెనిఫిట్, శాశ్వతపూర్తి వైకల్యం, శాశ్వత పాక్షిక వైకల్యం ఈ మూడింటిలో ఏదో ఒకటి జరిగినా సరే రూ.10లక్షల బీమా వర్తిస్తుందని, ప్రతి ఒక్కరు ఈ బీమా పథకంలో చేరాలని, అదేవిధంగా పోస్టాఫీస్ ఇతర పథకాలైన సుకన్య సమృద్ధియోజన, పిఎల్ఐ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ డాక్‌సేవక్, (జిడిఎస్) శివశంకర్, ఓపెన్ ఐస్ సొసైటి మహిళ సభ్యులు రామిశెట్టి రేణుక, సులువ నాగలక్ష్మి, పాలెపు శిల్ప, బాలెబోయిన లక్ష్మి, రజిత, ఉష,శిరీష, రమణ, నాగమణి, రషీదా, అరుణతదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య మహిళా కార్మికుల కాళ్లు కడిగి సత్కరించిన గూడూరు

*బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ప్రత్యేకంగా పారిశుద్ధ్య మహిళా కార్మికుల కాళ్ల కడిగారు. అనునిత్యం తెల్లవారు జాము నుంచి పారిశుద్ధ్యం విధులు నిర్వహిస్తున్న వంద మంది సఫాయి మహిళా కార్మికులను మహిళా దినోత్సవం సందర్భంగా వారు చేస్తున్న సేవకు గుర్తింపుగా వారందరికి గౌరవంగా గూడూరు నారాయణరెడ్డి గూడూరు గ్రామంలో సఫాయి మహిళా కార్మికుల కాళ్ల కడిగి వారికి బట్టలు పెట్టి ప్రశంసా పత్రంతో సత్కరించారు. మహిళ పారిశుద్ధ్య కార్మికుల కాళ్లను కడగడం వారికి ఇచ్చిన గౌరవం అన్నారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ధనాన్ని దోచుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వంను గద్దె దింపేందకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలన్నారు. మహిళా దినోత్సవం నాడే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడి నోటీసులు రావడం దురదృష్టకరమన్నారు. మన దేశంలో



మహిళలను ఎంతో గౌరవంగా చూస్తామని, అలాంటి మన రాష్ట్రంలో మహిళలపై అనునిత్యం దాడులు, మానభంగాలు, ర్యాగింగ్‌లతో అనేక మంది మహిళలు లైంగిక హింసకు గురై చనిపోతున్నారని, ఇటీవల జరిగిన ప్రీతి మరణంపై వారి కుటుంబానికి ప్రభుత్వం ఏ న్యాయం చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టం ప్రకారం పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని, కానీ మన రాష్ట్రంలో మాత్రం రూ.8500లు మాత్రమే ఇస్తుందన్నారు. కనీస వేతనం అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతుందన్నారు. బంగారు తెలంగాణ పేరుతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు సుర్వి లావణ్య, బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వైజయంతి, స్వచ్ఛ్ సర్వేక్షన్ ఇంచార్జ్ నేహా, చందన, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షులు పాధరాజు సునిల్, కుమార్, మున్సిపల్ పారిశుద్ధ్య మహిళా కార్మికులు, ఎఎన్ఎంలు తదితరులున్నారు.

## మహిళ లేకుంటే సృష్టి లేదు : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, మార్చి 8 ప్రభాతవార్త*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పురపాలిక సంఘం కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజు మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సముచిత స్థానం లభించిందన్నారు. ఆడ బిడ్డ కడుపులో పడ్డ నుంచి పెరిగి పెద్ద అయిన తర్వాత పెళ్లి చేసి పంపించడానికి కూడా కల్యాణ లక్ష్మీ ఇంటి పెద్దన్నగా ఆదుకుంటున్నాడన్నారు. మహిళల సంక్షేమం కోసం వడ్డీలేని రుణాల కింద రూ.750లను కేటాయించి మహిళలకు సిఎం కేసిఆర్ గౌరవం కల్పించారన్నారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని మహిళా పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, ఆర్‌పిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, నాయకులు బత్తుల స్వామి, వెన్‌రెడ్డి సంధ్య, మెస్మా టిఎంసి కవిత, మున్సిపల్ సిబ్బంది ఆర్‌పిలు తదితరులున్నారు. అదే విధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక 18వ వార్డులో



కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా ఆధ్వర్యంలో వార్డుకు చెందిన మున్సిపల సిబ్బంది, ఆశా వర్కర్లు, ఆర్‌పిలను ఘనంగా సన్మానించారు. వేడుకల్లో అంగన్‌వాడి టీచర్ సుజాత, జ్యోతి, ఆశా వర్కర్ స్వాతి, సిబ్బంది లక్ష్మమ్మ, జ్యోతి, సబిత, కాసోజు గోవర్ధన్, రాజు, సుజాత, స్వర్ణలత, రమాదేవి, దినేష్ తదితరులున్నారు.

## టైగర్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, మార్చి 8 ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను టైగర్ చారిటబుల్ ట్రస్టు తరపున గత 20 సం.రాల నుంచి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా బుధవారం స్థానిక గ్రామ పంచాతయీ మహిళా సిబ్బందికి, బీబీనగర్‌లో ఉన్నటువంటి అన్ని పాఠశాలల ఆయమ్మలు, చిన్న పిల్లలకు సేవ చేసే మహిళలు అందరిని ఘనంగా సన్మానించి వారికి చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ పంజాల సురేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజా సేవలో నిమగ్నమైన మహిళల దీవెనలు తమపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సామ ఇంద్రసేనారెడ్డి, నెదునూరి ముఖేష్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, ఉప సర్పంచు దస్తగిరి, వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, టంటం రఘు, సామల వేణు, నెల్లుట్ల శ్రీశైలం, మంగ లింగేష్, రొడ్డ యమున, గ్రామ పంచయతీ మహిళా సిబ్బంది, అన్ని పాఠశాలలకు చెందిన ఆయాలు తదితరులున్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి మార్చి 8 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధ వారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ



అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అను వంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మి నర్సింహా మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యూకిడ్స్ పాఠశాలలో మహిళా దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త. మార్చి 8ః*

హాలియా మున్సిపాలిటీలోని న్యూకిడ్స్ పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘణంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులైన అమృత, శ్రీవాణి, లక్ష్మి, సుభాషిని, చైతన్య, శైలజ, చాందినిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, అర్ధిఖంగా రాజకీయంగా ముందుకు రాణించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.